
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 113 | ది. 4-8-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 113 | Date : 4-8-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# తాగునీటి ఎద్దడి సమస్యపై దృష్టి పెట్టండి

**● రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి ● ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఎల్ నినో పరిస్థితుల కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి ఎద్దడి సమస్యపై దృష్టిపెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను, రిజర్వాయర్లలో, నీటి వనరుల్లో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఎగువన వర్షాలు కురుస్తున్నందున్న కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయని అధికారులు వివరించారు. కృష్ణానదిలో కొద్ది రోజులుగా ప్రవాహాలు మొదలైనట్లు వివరించారు. అలాగే గోదావరిలో వరద పరిస్థితిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కృష్ణా బేసిన్లో ఎగువ నుంచి వచ్చే వరదను సద్వినియోగం చేసుకునేలా నీటి నిర్వహణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్షాభావం వల్ల రానున్న రోజుల్లో పశుగ్రాసం కొరత వచ్చే అవకాశం ఉందని...దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాల్లో తరుచూ తాగునీటి పరీక్షలు జరపాలని... ల్యాబ్ టెస్టుల నివేదికలను విడుదల చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి... అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రవాణ శాఖలో పూర్తి స్థాయి టెక్నాలజీ వినియోగం, అనవసర నిబంధనల తొలగింపు వంటి అంశాలకు తీసుకుంటున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్, ఫారం-5డీ వంటి పరీక్షలను తొలగించడం వంటి చర్యల ద్వారా అవినీతిని తగ్గించడం, సులభతర సేవలను అందించే అవకాశం కలుగుతుందని అధికారులు చెప్పారు. దశలవారీగా రవాణా శాఖలో ఈ సంస్కరణలు చేపట్టేలా తాము ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. వీలైనంత మేరకు అనవసర నిబంధనలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇక సిద్ధం అయిపోండి, ఆగస్టు 5 కేంద్రం సంచలన నిర్ణయం..!?



**న్యూఢిల్లీ, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రధాని మోదీ పాలనలో ఈ రోజుకు ఒక ప్రత్యేకత.. సెంటిమెంట్ ఉంది. ఎన్నో సంచలన నిర్ణయాలకు ఇదే తేదీన జరిగాయి. మరో రెండు రోజుల్లో ఇదే తేదీ రానుంది.దేశ రాజకీయాల్లోనూ కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. అటు ఢిల్లీలో కేంద్రంలోని ముఖ్యులు కీలక మంత్రాంగం కొనసాగిస్తున్నాయి. మరో వైపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. మరో సంచలన నిర్ణయం దిశగా కేంద్రం సమాయత్తం అవుతు న్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో.. ఏం జరుగుతోంది.. కేంద్ర నిర్ణయం ఏంటనే ఉత్కంఠ పెరుగుతోంది. కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2019 లో ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు ప్రతిపాదన అనూహ్యంగా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. విపక్షాలు సైతం అంచనా వేయలేని విధంగా ఈ చట్టం ప్రతిపాదన.. ఆమోదం.. అమలు ద్వారా ప్రధాని మోదీ.. షా ద్వయం తమ కార్యాచరణ పక్కాగా అమలు చేసారు. ఈ నిర్ణయం దేశ వ్యాప్తంగా అందరి ప్రశంసలు అందు కుంది. అదే విధంగా 2020 ఆగస్టు 5న అయోధ్య రామ మందిర నిర్మాణానికి భూమిపూజ జరిగింది. శతాబ్దాల కాలంగా కోట్లాది మంది ఆకాంక్ష నెరవేర్చేందుకు తొలి అడుగు పడిన రోజు. తరువాత 2024 జనవరి 22న రామాలయం ప్రారంభం అయింది. మోదీ ప్రభుత్వంలో ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆగస్టు 5 మరో సారి వస్తున్న వేళ... ఈ సారి తీసుకునే నిర్ణయం పైన అంచనాలు మొదలయ్యాయి.

**ప్రధాని నిర్ణయం పై ఉత్కంఠ..** ఇక.. సెంటిమెంట్ గా మారిన ఆగస్టు 5 వస్తుండటంతో ఈ సారి కీలక ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. కేంద్రం ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు.. డీ లిమిటేషన్ బిల్లును గతంలో వీగిపోవటంతో ఈ సారి ఎలాగైనా ఆమోదించేలా కార్యాచరణ సిద్ధం చేసింది. టీఎంసీ, ఆప్, శివసేన (థాకరే) నుంచి చీలిక ఎంపీల మద్దతు తో బిల్లు పాస్ చేయించాలని భావిస్తోంది. అయితే.. ఢిల్లీలో మారుతున్న రాజకీయ లెక్కల వేళ ఈ సమావేశాల్లో బిల్లు ఉంటుందా లేదా అనేది సస్పెన్స్ గా మారుతోంది. అయితే.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాత కేంద్ర కేబినెట్ ప్రక్షాళన తప్పదని భావిస్తున్నారు. ఇప్పటికే కసరత్తు పూర్తయింది. పాలనా పరంగానూ పలు నిర్ణయాల అమలు దిశగా కేంద్రం కొత్త ఆలోచనలు సిద్ధం చేస్తోంది. దీంతో.. పార్లమెంట్ సమావేశాలు ప్రస్తుతం కొనసాగుతున్న వేళ.. ఆగస్టు 5న కేంద్రం ఏ నిర్ణయం చేస్తుందనేది రాజకీయంగా ఇప్పుడు ఉత్కంఠ పెంచుతోంది.

# కూటమి ప్రభుత్వం పరిపాలనపై ప్రజలంతా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు

**● వెంటనే పెండింగ్ బిల్లులు అందించాలి ● మంత్రి సారధి ఆదేశం**



**నూజివీడు,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి నూజివీడు పట్టణం 13,14,వ వార్డులో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి యొక్క సమస్యలను తెలుసుకుని వారికి కావలసిన సంక్షేమ అభివృద్ధి పథకాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరలో అందించాలని అధికారులకు ఆదేశించిన మంత్రి. డోర్ టు డోర్ కార్యక్రమంలో కొన్ని కొన్ని సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన మంత్రి. ప్రధాన సమస్యల్లో కొన్ని త్రాగునీరు అందడం లేదని వెంటనే పరిష్కరించాలని కోరగా త్వరలో సమస్యను పరిష్కరించి త్రాగునీరు అందించాలని అధికారులు ఆదేశించారు. కొంతమంది పింఛన్లు మరియు తల్లికి వందనం అందలేదని మంత్రినీ కోరగా అందక పోవడానికి గల కారణాలు తెలుసుకొని త్వరలో అమ్మఒడి పథకం అందేలా చూడాలని మంత్రి ఆదేశించారు. కొంతమంది ఇల్లు నిర్మించుకొని చాలా రోజులు అయిందని బిల్లులు అందాలని కోరగా అధికారులకు ఆదేశించిన మంత్రి.పింఛన్లు మంజూరు చేయాలని కోరగా అర్హతను బట్టి త్వరలో అందేలా చూడాలని ఆదేశించిన మంత్రి. కొంతమంది టి డ్ కో ఇల్లు మంజూరు అయిన ఇంతవరకు అధికారులు మాకు ఇల్లు అందజేయలేదని అడగగా వచ్చే ఎనిమిది మాసాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అందజేస్తామని మంత్రివర్యులు మాటిచ్చారు. డ్రైనేజి, మరియు విద్యుత్ బిల్లు సమస్యను పరిష్కరించమని కోరగా మంత్రివర్యులు అధికారులకు ఆదేశించారు. కొంతమంది విచిత గ్యాస్ పథకం అందాలని కోరగా ఆన్లైన్ ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించి అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. తల్లికి వందనం అందని వారికి ఎందుకు అందలేదో వివరించి టెక్నికల్ సమస్యను పరిష్కరించి వెంటనే అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గడచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఈ కార్యక్రమం రూపొందించారు అన్నారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేయాలని వారికి అవసరమైన సంక్షేమ మరియు ఇతర అభివృద్ధి పథకాలు అందని పక్షంలో అవసరం మేరకు త్వరలో వ అందేలా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమం రెండు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు.మునుపెన్నడూ లేని విదంగా అభివృద్ధి ఈ రెండేళ్లలో జరిగిందని మంత్రివర్యులు అన్నారు. గత ప్రభుత్వం విద్వాంసాలు రౌడీయిజానికి ప్రాముఖ్యత ఇచ్చి అభివృద్ధిని మరిచిందన్నారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమం లో త్రాగునీరు సాగునీరు విద్యుత్ రోడ్లు డ్రైనేజీ మరియు ఇతర ముఖ్య సమస్యలను తెలుసుకుని అవసరాన్ని బట్టి తక్షణమే పరిష్కరించే విధంగా అభివృద్ధి పథకాలు త్వరితగతను అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆగస్టు 5 న పశ్చిమగోదావరి జిల్లాలో వైయస్ జగన్ పర్యటన

**● దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శన**

**● పొగాకు కొనుగోళ్ల పరిశీలన---రైతులతో ముఖాముఖి**



**తాడేపల్లి,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆగస్టు 5 న పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కొనుగోళ్ల తీరును పరిశీలించడంతోపాటు పొగాకు రైతులతో నేరుగా మాట్లాడను న్నారు. పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం 9.30 గంటలకు వైయస్ జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి, ఉదయం 10.30 గంటలకు దేవరపల్లి చేరుకుంటారు. అక్కడి పొగాకు కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోళ్లను పరిశీలిస్తారు. అనంతరం పొగాకు రైతులతో ముఖాముఖి నిర్వహించి, పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకుంటారు. రైతుల సమస్యలు, ఇబ్బందులపై వారితో నేరుగా చర్చిస్తారు. కార్యక్రమం ముగిసిన అనంతరం వైయస్ జగన్ మధ్యాహ్నం దేవరపల్లి నుంచి తిరుగు ప్రయాణమవుతారు.

# చేనేత రంగం అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి

**కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి, ఎమ్మెల్సీ రాజశేఖరం, పద్మశ్రీ**



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** చేనేత రంగం అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ కుసుమ సత్య ఫంక్షన్ హాల్లో ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో, సహకార సంఘాలు కు అవార్డులు ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ నెల 7 వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు చేనేత రంగానికి అనేక పథకాలు ఏర్పాటు చేశారని చెప్పారు. అదేవిధంగా చేనేత సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ పెరబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ నేడు రైతన్న, నేతన్న లు ఇబ్బందులు లో ఉన్న మాట వాస్తవమని చెప్పారు. రాష్ట్రంలో మంగళగిరి కేంద్రంగా, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో చేనేత రంగం గత వైభవానికి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఇటీవల ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులు తో మంత్రి లోకేష్ నిర్వహించిన ముఖాముఖి అనంతరం అందరికీ చేనేత వస్త్రాలు బహుమతి గా ఇచ్చారని గుర్తు చేసారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ బి సీ వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్య నారాయణ మూర్తి మాట్లాడుతూ చేనేత రంగం గత వైభవానికి ప్రజాప్రతినిధులు అంతా కృషి చేస్తామని అన్నారు. కౌడ ఛైర్మన్ తలాటం సత్య మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేనేత రంగం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చేనేత రంగం సభ్యులు కు ఎటువంటి సమస్యలు ఉన్నా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి కి తీసుకు వెళ్తాను అని హామీ ఇచ్చారు. ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ ఛైర్మన్ వల్లభనేని గోపీచంద్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రపంచ స్థాయిలో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. దీనిలో భాగంగా చేనేత సంఘాల అభివృద్ధి కి తమ సంస్థ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో, సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ప్రపంచంలో పలు రంగాల్లో నిష్ణాతులైన వారిని మన దేశానికి తీసుకు వచ్చి ప్రపంచ స్థాయి మార్కెట్ సృష్టించ మని వివరించారు. చేనేత కు బ్రాండ్ అంబాసిడర్ గా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. పోస్టర్ లాంచ్ కు ఆయనను కలిసేందుకు ప్రయత్నించగా అపాయింట్మెంట్ దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేనేత కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కు ప్రయత్నించగా ,అపాయింట్మెంట్ దొరకలేదని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సాఫ్టవేర్ వ్యాపార వేత్త గుత్తా వెంకట్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, గంజి చిరంజీవి,ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ పప్పు దుర్గా రమేశ్, ఫిలిప్పీన్స్ దేశ గౌరవ సలహా దారి, మిస్ యూనివర్స్ జెన్నీ లీవ్ జీ మానో , దుబాయ్ వ్యాపార వేత్త, సాంస్కృతిక సలహా దారుడు డాక్టర్ కబీర్ , ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ కో ఛైర్మన్ వల్లభనేని అరుణ శ్రీ తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చేనేత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ పేరుతో ఉద్యోగాల మోసం!

**● నకిలీ నియామక లేఖలపై సీఐడీకి ఫిర్యాదు**

**● డబ్బులు అడిగితే నమ్మొద్దని నిరుద్యోగులకు అధికారుల హెచ్చరిక**

**అమరావతి,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పేరుతో నకిలీ నియామకాల మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వ చిహ్నాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముద్రలు, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పేరు, మంగళగిరిలోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయ చిరునామాను అక్రమంగా ఉపయోగించి నకిలీ నియామక ప్రకటనలు, ఇంటర్వ్యూ కాల్ లెటర్లు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు రూపొందించి నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాల మేరకు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. ప్రకాష్ రావు డీజీపీ కార్యాలయంలోని సీఐడీ డైరెక్టర్ జనరల్ రవిశంకర్ అయ్యన్నార్‌కు రాతపూర్వకంగా సోమవారం ఫిర్యాదు చేశారు.

**అధికారిక వెబ్ సైట్ చూడాలి..** వాట్సాప్, ఈ-మెయిల్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నకిలీ ఉద్యోగ ప్రకటనలు పంపించి, ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగులనుశీచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఉద్యోగం కోసం ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, సర్టిఫికెట్ ధ్రువీకరణ పేరుతో ఎలాంటి మొత్తాలు చెల్లించవద్దని అధికారులు స్పష్టంచేశారు. ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు, దరఖాస్తులు, ఇంటర్వ్యూలు, ఫలితాల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పద సందేశాలు, నకిలీ నియామక లేఖలు అందినట్లయితే వెంటనే పోలీసులకు లేదా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని నరేంద్ర మోదీతో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మర్యాదపూర్వక భేటీ

**న్యూఢిల్లీ, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పల్నాడులో నిర్వహించిన 'క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' విజయంపై సమగ్ర నివేదికను ప్రధాని మోదీకి అందజేత. 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందించినట్లు ప్రధాని మోదీకి వివరించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు. 83,365 మంది రైతులకు రూ.2,286 కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడి. మహిళలు, యువత, మీవీజులు, చేతివృత్తిదారులు, స్వయం సహాయక సంఘాలకు విస్తృతంగా ఆర్థిక సాయం అందించినట్లు వివరణ. పల్నాడు గ్రామీణ ఆర్థికాభివృద్ధి నమూనాను ప్రధాని మోదీ అభినందించి, 'వికసిత్ భారత్' లక్ష్యానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.

# మరింత పటిష్టంగా అభివృద్ధి పథకాల అమలు

## -సిఎస్ సంజయ్ జాజు



**హైదరాబాద్, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత పటిష్టంగా అమలయ్యేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయము అవసరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, మహేష్ దత్ ఎక్కా, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, నవీన్ మిట్టల్ , ప్రత్యేక కార్యదర్శులు సందీప్ సుల్తానియా, క్రిస్టినా చొంగ్తూ, వాణి ప్రసాద్, దాన కిషోర్, రఘునందన్ రావ్, కార్యదర్శులు గౌరవ్ ఉప్పల్, హరిచందన, బాల మాయాదేవి మోహన్, ఇలంబర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దార్శనికతతో రాష్ట్రంలో పురోగతిలో ఉన్నఅనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేందుకు వివిధ శాఖల మధ్య అంతర్గత సమన్వయము అవసరమని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాలు, అమలు తదితర వివరాలను సవివరంగా తెలిపే డాష్ బోర్డు ను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా ఈ పథకాలు, కార్యక్రమాలు లక్ష్యాల మేరకు అమలవడానికి స్పీడ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మరో వారం రోజుల్లో ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలు, కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల పనితీరు, లక్ష్యాలు, పురోగతి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రప్రాయోజిత పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యదర్శులతో త్వరలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని, ఇందుకు సన్నద్ధం కావాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతీ శాఖలో అమలవుతున్న వినూత్న పథకాలు/ విజయ గాథాలపై నివేదిక రూపొందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలతో సహా అన్నింటికీ టి- ఫైబర్ కనెక్టివిటీ ని తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విజన్ డాక్యుమెంట్-2047 లో సూచించిన నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, నివేదికలు, ప్రతిపాదనలను సకాలంలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని, తద్వారా కేంద్ర నిధులు విడుదల కావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. నవంబర్ 14వ తేదీ నుండి రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఖేలో-ఇండియా క్రీడోత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు వివిధ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దాదాపు 7 వేలకు పైగా క్రీడా కారులు, అధికారులు, కోచ్ లు హాజరయ్యే ఈ ఖేలో ఇండియా స్పోర్ట్స్ కు 26 క్రీడా రంగాల్లో పోటీలను 11 వేదికలలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కొర్ పరిధిలో వాహన కాలుష్యాన్ని తగ్గించాలన్న ముఖ్యమంత్రిగారి ఆదేశాలమేరకు డీజిల్ తో నడిచే ఆటోలకు ఎలక్ట్రిక్ ఇంజన్లు అమర్చే పథకాన్ని వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో వరి పంటకు సరిపడా నీరు లభ్యం కాదని, ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని సిఎస్ సూచించారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం



**విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 19 81 -82 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సంబరాలు నిర్వహించుకున్నారు. అలనాటి తరగతి గదులలో మరువలేని మరపురాని మధురమైన సుమధుర స్మృతుల గురించి గుర్తు చేసుకున్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు





**విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావుల సంయుక్త సారధ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని( చిన్ని) శివనాథ్ జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 15 అడుగుల భారీ కేకు ఏర్పాటు చేసి కేకు కటింగ్ కార్యక్రమ ఉత్సవాలను ఉల్లాసంగా ఉత్సాహంగా జరిపారు. ఏడు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి వైసిపి కుటుంబాలకు పార్టీ రహితంగా పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను), మట్ట వేణుగోపాలరావు, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, కొర్లమండ కే రాజా, కంభంపాటి బద్రీనాథ్ అనుమోలు శివ బాజీ, ఆకుల రాధాకృష్ణ, వల్లభనేని వెంకటేశ్వరరావు గరిమెళ్ళ భాస్కరరావు చెన్నారావు,ముత్తం శెట్టి వెంకటేశ్వరరావు వంశీ, పులపాక శ్రీనివాసరావు, సంబారు నాగలక్ష్మి, అబ్బినేని మల్లి, గిరి రెడ్డి, అశోక్, కిలారి అప్పారావు, నందమూరి శ్రీరామచంద్ర, గాదె రమేష్, టైటాన్స్, సీనియర్ గిరిజన నాయకులు రాంబాబు, డాక్టర్ కే రంగారావు, ఎం రాజశేఖర్, దాయక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటివి వారోత్సవం సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ



**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పెడన మండలం పుల్లపాడు గ్రామంలో సోమవారం నాడు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని ఈ అంగన్వాడి సెంటర్లో సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ )ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సూపర్వైజర్ గోపి వెంకటేశ్వరమ్మ పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు.ఏ ఎన్ ఎం శివమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పి నాగమణి డి నాగమణి కె భాగ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో పరిస్థితులపై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం సోమవారం బాపులపాడు మండలంలోని వేలేరు, రేమల్లె, సింగన్నగూడెం, రంగన్నగూడెం గ్రామాల్లో వరి, చెరుకు, పామాయిల్ పంటలను పరిశీలించింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వరి పంటలో ఇనుము ధాతు లోప నివారణ, సుడిదోమ నియంత్రణ, చెరుకు పంటలో తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. పామాయిల్ పంటలో ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలని రైతు ప్రతినిధులు కోరగా, అవసరమైన ఎరువులను పి.ఎ.సి.ఎస్.ల ద్వారా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ పర్యటనలో కె.వి.కె. ఘంటసాల సమన్వయకర్త డా. డి. సుధారాణి, డీన్ డా. టి. శ్రీనివాస్, ఇతర శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయాధికారి రంగనాథ్ బాబు, రైతు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న ఎన్టీఆర్ జిల్లా రెడ్‌క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశం: డాక్టర్ జి. సమరం



**విజయవాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** భారత రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 27వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి. సమరం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చేపట్టిన సేవా కార్యక్రమాలు, వార్షిక నివేదిక, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. సొసైటీ జీవిత సభ్యులు, మేనేజింగ్ కమిటీ సభ్యులు, అర్హులైన సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరై సమావేశ కార్యక్రమాల్లో పాల్గొనాలని డాక్టర్ జి. సమరం కోరారు.

# వంద రుద్రాక్ష సింధూర కుంకుమార్చన కార్యక్రమాల నిర్వాహణే లక్ష్యం...

-వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాద్



**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా విశ్వాహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న రుద్రాక్ష--సిందూర కుంకుమార్చన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాద్ చెప్పారు.ఇప్పటివరకు 25 కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా హిందూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.మనం ముందుగా హిందువులం" అనే భావనను బలంగా ప్రజల్లో నెలకొల్పగలిగామన్నారు. అదేవిధంగా ప్రతి భక్తునిలో దైవభక్తితో పాటు దేశభక్తి అనే ద్వంద్వ స్ఫూర్తిని పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ సంవత్సరం ముగిసేలోపు 100 రుద్రాక్ష--సిందూర కుంకుమార్చన కార్యక్రమాలను పూర్తి చేయడ లక్ష్యం అని శ్రీనాద్ అన్నారు అదే సమయంలో ప్రతి ప్రాంతంలో ఖండ ప్రకండ కమిటీల ఏర్పాటుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమాలను సంస్థాగత విస్తరణకు ఒక అవకాశంగా మలుచుకొని కొత్త కార్యకర్తలను గుర్తించి బాధ్యతలు అప్పగించి బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి విశ్వ హిందూ పరిషత్ కార్యవర్గ సభ్యుడు మాతృశక్తి కార్యకర్త బజరంగ్ దళ్ కార్యకర్త ఆలయ కమిటీలు తమ తమ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ 100 కార్యక్రమాల లక్ష్యంతో పాటు ఖండ--ప్రకండ కమిటీల నిర్మాణ లక్ష్యాన్ని కూడా సాధించేందుకు కృషి చేయవలసిందిగా శ్రీనాద్ కోరారు. "ప్రతి గ్రామంలో ప్రతి ఆలయంలో -- ప్రతి హిందూ కుటుంబంలో భక్తి దేశభక్తి హిందూ ఐక్యత జ్యోతిని వెలిగిద్దాం అని అన్నారు.

# రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి ఘనంగా

- జాతీయ పతాక రూపకర్తకు నివాళులర్పించిన ఏపీఆర్‌డీసీ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్

**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం కానుమోలు గ్రామ గ్రంథాలయంలో రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహనీయుడు స్వర్గీయ పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్‌డీసీ) డైరెక్టర్ శ్రీ గరికిపాటి శివశంకర్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి గర్వకారణమైన జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ, జాతీయ నాయకుల జీవిత చరిత్రలను భావితరాలకు




పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రంథాలయ అధికారి శ్రీ షేక్ రహీం పింగళి వెంకయ్య దేశానికి అందించిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తట్టి రామస్వామి, రాణా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని పింగళి వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# భక్తిశ్రద్ధలతో గ్రామదేవత గంగానమ్మ తల్లికి ఆషాఢ సారె

- 108 బిందువులతో జలాభిషేకం.. శాకంబరీ దేవిగా అమ్మవారి విశిష్ట అలంకారం
- 12 రకాల పిండి వంటలు, మంగళ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు





**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ గంగానమ్మ తల్లికి ఆషాధ సారే కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు స్వయంగా తయారుచేసిన 12 రకాల పిండి వంటలతో పాటు పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు, గాజులు, గోరింటాకు, అద్దం, దువ్వెన, పండ్లు, కూరగాయలు తదితర మంగళ ద్రవ్యాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి 108 బిందువులతో జలాభిషేకం నిర్వహించి, అనంతరం పంచామృతాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ విష్ణు పాండ్యా వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని కూరగాయలతో శాకంబరీ దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే ఆలయంలో కొలువై ఉన్న సీతాదేవి, గోదాదేవిలకు కూడా శాకంబరీ అలంకారం చేశారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి శ్రీమతి పరుచూరి సుకన్య మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా గ్రామదేవత గంగానమ్మ తల్లికి ఆషాఢ సారే సమర్పిస్తున్నామని, ఈ సంవత్సరం ఆరో ఏడాదిగా ఈ కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. మహిళలు భక్తిశ్రద్ధలతో సిద్ధం చేసిన నైవేద్యాలు, మంగళ ద్రవ్యాల సమర్పణ గ్రామ సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కొల్లిపర కిషోర్ కుమార్, శ్రీమతి దేవి దంపతులు అమ్మవారికి నూతన వస్త్రాలు, పూజా సామగ్రి, అభిషేక ద్రవ్యాలు, పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రతి ఇంటికి అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ కోదండ రామస్వామి దేవాలయ నిర్వహణకులు పరుచూరి రామకృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యత, భక్తి భావం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని, గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

-ప్రకృతి పరిరక్షణతోనే ప్రజారోగ్యం సాధ్యం







**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే అభివృద్ధి చెందిన దేశానికి బలమైన పునాది అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ప్రకృతిని కాపాడుతూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. విజయవాడ ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, శంకర నేత్ర చికిత్సాలయం, భీమవరం విష్ణు దంతవైద్య కళాశాల సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యలు అనేక కుటుంబాలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఏడాది లక్షలాది కుటుంబాలు వైద్య ఖర్చుల కారణంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు కుటుంబాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఆరోగ్యవంతమైన యువతే దేశ భవిష్యత్తని పేర్కొన్న ఆయన, ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ప్రాణాయామం చేయడం, చిరుధాన్యాలు, పోషకాహారం, ఇంట్లో తయారైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, సెల్‌ఫోన్లు, టెలివిజన్ వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. మనకు లభించిన విజ్ఞానం, సంపద, సేవా భావాన్ని సమాజ హితానికి వినియోగించడమే భారతీయ సంస్కృతి గొప్పతనమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# పెడన లో చేనేత కార్మికులకు శిక్షణా తరగతులు



**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** చేనేత కార్మికులు ఆధునిక శిక్షణ ద్వారా వృత్తిని మరింత పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ పిలుపునిచ్చారు. సంగం ఆధ్వర్యంలో పెడన పట్టణంలోని వీరభద్రపురంలో సోమవారం నాడు చేనేత కార్మికులకు రెండురోజుల శిక్షణ తరగతులు ప్రారంభమ య్యాయి. కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా కూడా కార్మికులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలకు సంబంధించి కొంత చర్చ జరిగింది. ఈ సమస్యలను ప్రభుత్వం త్వరిత గతిన పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామర్తి రాజు కట్టా శివ దుర్గారావు రాష్ట్ర కమిటీ సభ్యులు నందం చంద్రకళ రాష్ట్ర సహాయ కార్యదర్శి వాసా గంగాధరరావు జిల్లా కమిటీ పంచల నరసింహారావు రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరు రాజు వి రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలతో ప్రమేయం లేదన్న వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శిరసాని ప్రకాష్



**విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ శివారు నాయకులగూడెం గ్రామశీ లోని వికలాంగ వృద్ధురాలు యాదవ సామాజిక వర్గానికిచెందిన జువ్వన బోయిన పుష్పావతికి వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు అధ్యక్షులు శిరసాని ప్రకాష్ వెన్నుదన్నుగా నిలిచారు. మరిన్ని వివరాలలోకి వెళితే పూర్వార్జితంగా సంక్రమించిన పట్టా ల్యాండ్ 5 సేట్లు నందు వివాహం కూడా చేసుకొని తాను నివసిస్తున్నానని తమ తండ్రి చిన్న పిచ్చయ్య తనకు ఇచ్చారని తమ ఇంటికి దక్షిణ భాగంలో సిమెంట్ రోడ్డు వేయడంతో కొందరు పది రోజులుగా జాలువాగుకు అడ్డుగా మట్టిపోయటంతో స్వల్ప వర్షాలకు సైతం తమ ఇంటిలోకే వర్షపు నీరు వస్తున్నాయని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణికి ఆమె ఫిర్యాదు చేశారు. వయోభారశీ మరియు అంగవైకల్యం కలిగిన ఆమె సమస్యను పరిష్కరించాలని తాము రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో విజ్ఞప్తి చేస్తున్నామని జిల్లా వైసీపీ లీగల్ సెల్ కార్యదర్శి ప్రకాష్ ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేశారు.

# చిన్న పోతేపల్లిలో తల్లిపాల వారోత్సవం



**మచిలీపట్నం,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు బందరు మండలం తాళ్లపాలెం సెక్టర్ పరిధిలోని చిన్నపోతేపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ బి కృష్ణకుమారి తల్లులుకు గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ వి దీప్తి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు.



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 47 ఫిర్యాదులను స్వీకరించారు . వాటిలో భూ తగాదాలు 15, కుటుంబ కలహాలు 18 మరియు ఇతర విభాగాలకు చెందినవి 14 గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.

# ఆటోనగర్ కు ఐదు ఎకరాలు స్థలాన్ని కేటాయించండి




**విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో హెచ్ఎంసి గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలాన్ని అందించవలసిందిగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట సెవెన్ క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రాధ, లలిత రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు నూరుద్దీన్, కార్యదర్శి హుస్సేన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని చిన్ని పుట్టినరోజు వేడుకలు



**తిరువూరు,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు.. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# ప్రశాంతంగా హైదరాబాద్ పూజిత ఎన్ క్లేవ్ కాలనీ ఎన్నికలు

**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా, అనంతుల, రేపాల.**





హైదరాబాద్ (నిజాంపేట్) ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)హైదరాబాద్ మహా నగరంలోని అతిపెద్ద కాలనీలో బాచు పల్లి మున్సిపాలిటీ నిజాంపేట్ ముఖ్యమైనది. రాజీవ్ గాంధీ నగర్ లోని పూజిత ఎన్ క్లేవ్ కాలనీకి పోటా పోటీగా ప్రశాంతంగా ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెలువడిన అనంతరం కాలనీలోని అపార్ట్ మెంట్ లో విజయోత్సవ వేడుకలు జరిగాయి. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా అనశీతుల విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా పుట్టూరి శ్రీనివాసరెడ్డి , బొడ్డు నాగరాజు ప్రధాన కార్యదర్శిగా రేపాల శ్రీనివాసరావు చౌదరి సంయుక్త కార్యదర్శులుగా కాటే పల్లి హరిబాబు, వేగుళ్ల మణి అశ్విని జ్యోతి కోశాధికారిగా ఎల్ కె నాయుడు సంయుక్త కోశాధికారిగా కంభం నాగార్జున పి ఆర్ ఓ గా ఎం నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసి సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మరింత మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో శ్రద్ధ వహించాలని కోరారు

# వైభవంగా ముత్యాలమ్మ అమ్మ వారికి బోనాలు....

**వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు...**



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3 ( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించారు,గ్రామంలోని మహిళలు తలపైబోనాలతో సాంప్రదాయ వస్త్రధారణలో డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు,ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, వైభవంగా పూజలు నిర్వహించారు,గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కీ మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పంటల బీమాపై రైతులకు అవగాహన



**సంగం ఆగస్టు 03 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై సంగం పీఏసీఎస్‌లో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వి.శశిధర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు.వరి పంటకు ఎకరాకు రూ.840 వేరుసెనగ పంటకు రూ.280 చెల్లించాలని ఆగస్టు 15 లోపు బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో బాలకృష్ణ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ వేగవంతం



**సంగం ఆగస్టు 03 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలో ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దే ప్రక్రియను వేగవంతం చేసినట్లు తహసీల్దార్ సారంగపాణి తెలిపారు. మండలంలో 2,100 అనామలీస్ 304 నో-మ్యాపింగ్ ఓట్లు గుర్తించినట్లు చెప్పారు. ప్రతిరోజూ 150 నోటీసులు ముద్రించి బీఎల్‌వోల ద్వారా సంబంధిత ఓటర్లకు అందజేస్తూ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటర్ల వివరాల్లో మార్పులు అవసరమైన వారు సంబంధిత ఆధారాలతో తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్లు ఫారమ్-6 ద్వారా బీఎల్‌వో లేదా తహసీల్దార్ కార్యాలయంలో అలాగే ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా.

**దివ్యాంగుని అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**





**జవహర్ నగర్, ఆగస్టు 03:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ లో సమ్మయ్య అనే దివ్యాంగునికి 15 రోజుల క్రితం కారు ఢీకొట్టడంతో దివ్యాంగుడు సమ్మయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. అప్పటికప్పుడు ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించినప్పటికీ ఆదివారం రోజు తీవ్ర అవస్థకు గురైన సమ్మయ్యను గాంధీ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లడం జరిగింది. అక్కడికి వెళ్లిన అతను చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ పెట్టి శెట్టి శ్రీనివాస్ గుప్తా కు విషయం తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ 5000 రూపాయలు దివ్యాంగుని అంతక్రియకు సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దివ్యాంగులు కుటుంబంకు అన్నివేళలా అండగా ఉంటారని భవిష్యత్తులో వారి కుటుంబానికి కూడా అండగా నిలబడతానని వారు వారన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గతంలో సమ్మయ్య గృహ నిర్మాణానికి కూడా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా సహాయపడ్డారని గుర్తు చేశారు జవహర్ నగర్ లో వికలాంగులకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, చెన్నాపురం రమేష్, పెట్రోల్ బంక్ నరసింహ, అనూక్ ధనరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## సూరారంలో సర్వే నంబర్ 49 పరిధిలో

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

- కబ్జాదారుడు 'అక్రమ్' అక్రమ కట్టడాలపై అధికారుల ఉక్కుపాదం
- ప్రభుత్వ భూమి స్వాధీనం.. చర్యలపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు





**సూరారం, ఆగస్టు 3, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 49లోని ప్రభుత్వ భూమిలో జరిగిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, మునిసిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. కబ్జాదారుడు అక్రమ్ చేపట్టిన అక్రమ కట్టడాలను సోమవారం నాడు



భారీ భద్రత నడుమ యంత్రాల సహాయంతో అధికారులు కూల్చివేశారు.

**ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం"**గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు, సామాజిక వేత్తలు అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేశారు. అయితే అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణదారులు కట్టడాలను కొనసాగించారు. ఎట్టకేలకు ఇన్నాళ్లకు అధికారులు స్పందించి, ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకుంటూ కూల్చివేతలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నిరంతరం కూల్చివేతలు కొనసాగాలి** ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడే వారిపై ఇలాగే కఠినంగా వ్యవహరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో మిగిలిన ప్రభుత్వ భూములను కూడా కాపాడేందుకు అధికారులు నిరంతరం ఇలాంటి పర్యవేక్షణ, కూల్చివేతల చర్యలు కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చొరవతో ముందుకు పడిన పనులు
- స్పందించి చర్యలు తీసుకున్న అధికారులకు, వారాల వినోద్ కుమార్‌కు స్థానికుల కృతజ్ఞతలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3, (వార్తాప్రభ) :** సూరారం 292 విభాగం (డివిజన్) పరిధిలోని సాయిబాబా నగర్, మరాఠీ బస్తీ, సిద్ధార్థ నగర్ ప్రాంతాలలో గత కొంతకాలంగా వేధిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ ప్రాంతాల్లో మురుగునీటి పారుదల సరిగ్గా లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారాల వినోద్ కుమార్ తక్షణమే చొరవ చూపారు. బస్తీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య తీవ్రతను వారాల వినోద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, జలమండలి మరియు మునిసిపల్ అధికారులతో మాట్లాడి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి పనులను వేగవంతం చేశారు. చిరకాలంగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్య తీరడంతో మరాఠీ బస్తీ అధ్యక్షుడు అశోక్, బస్తీ నివాసితులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు, ప్రత్యేక



చొరవ చూపిన వారాల వినోద్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాజ్ కుమార్ ముదిరాజ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు యూనిఫామ్ బహూకరణ



**పెడన ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల పెడన లో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం నాడు కళాశాలలో ప్రధమ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువు చున్న యాభై మంది విద్యార్థులకు కళాశాల లైబ్రరీసైన్సు అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మిత్రులు సంకా రమేష్ ,భండారు ఆనందప్రసాద్ మట్టా రాధాకృష్ణ మూర్తి ,యక్కల సాయి సంతోష్ కొలుకుల జయ శంకర్ గుత్తి వెంకట సుబ్బారావు, గుత్తి కోట సుబ్బారాయుడు డాక్టర్ హరిదాస్ లు అందించిన సుమారు యాభై వేల రూపాయల విలువైన యూనిఫామ్ లను ఇంటర్మీడియట్ విద్యా జిల్లా అధికారి యస్ సరళకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుకరించారు. ఈసందర్భంగా సరళకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి సమయపాలన పాటిస్తూ ఏరోజు పాఠాలు ఆరోజే చదవటంవల్ల పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా చదువు కొని మంచి ర్యాంకులు పొందవచ్చునని ఆకాంక్షను తెలియజేసారు. ఈనాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కె సి యస్ వి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల చేరికలు మెరుగుదలకు అవసరమైన పేద విద్యార్థులకు యూనిఫామ్ లను నాగరవి వారి మిత్రులు అందజేయడం ముదావహం అని కొనియాడారు. విశ్రాంత డి వి ఇ ఓ మట్టా రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యం కలిగిన అధ్యాపకులు ఉంటారని అందరూ ప్రభుత్వ కళాశాల లో చేరాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షు భండారు ఆనందప్రసాద్ స్నేహితులు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో కళాశాల లైబ్రరీసైన్సు అధ్యాపకులు నాగరవి పేరిశెట్టి కళాశాల ప్రిన్సిపాల్ రామారావు యస్ సరళకుమారి భండారు ఆనంప్రసాద్ మట్టా రాధాకృష్ణ మూర్తి కట్టా వెంకట నాగేశ్వరరావు అధ్యాపకులు నాగరవి పేరిశెట్టి ,నిరంజన్ రూపానాగశ్రీ గంగాధర్ గిరి రాజ్యలక్ష్మి ,దుర్గ అనిత ఉదయభాస్కర్ రాజ్యలక్ష్మి, విజయ్ ,సైదా ,శ్రీనుబాబు మరియు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# బి.ఆర్.ఎస్.లోకి పెద్ద ఎత్తున్న కొనసాగుతున్న చేరికలు.

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చేరికలు కొనసాగుతున్నాయి.వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్న నేపథ్యంలో పార్టీ బలం రోజురోజుకూ పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ క్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రోద్బలంతో,చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సహకారంతో, శ్రీనివాస్ గౌడ్, రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి,అభినంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వరకు వచ్చిన ప్రజలకు సకాలంలో న్యాయం జరగాలి

**-అధికారులను ఆదేశించిన కమిషనర్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు స్వీకరించారు.సీఎంసీ కమిషనర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్‌కు 21, ఇంజినీరింగ్‌కు 9, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్‌కు 3, అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి 2 ఫిర్యాదులు అందాయి.ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్ కేటాయించి సంబంధిత శాఖలకు పంపించినట్లు అధికారులు తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సకాలంలో న్యాయం అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే సమర్థవంతమైన వేదికగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# సూరారం నూతన సీఐ కొక్కొండ బాలరాజుకు సత్కారం

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ నేత కుంట సిద్ది రాములు**



**సూరారం, ఆగస్టు 3, (వార్తాప్రభ) :** సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొక్కొండ బాలరాజును బిఆర్ఎస్ నేత కుంట సిద్ధిరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలుసుకుని, బాధ్యతలు చేపట్టినందుకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొక్కొండ బాలరాజును శాలువాతో ఘనంగా సన్మానించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. సూరారం ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, బస్తీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో ఇంచార్జి మేనేజర్ గా సత్యనారాయణ

**గుడివాడ, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ ఎపిఎస్ ఆర్టిసి డిపో ఇంచార్జ్ మేనేజర్ గా సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఇంచార్జి డిపో మేనేజర్ సునీల్ కుమార్ మంగళగిరి డిపో ఇంచార్జి మేనేజర్ గా బదిలీ పై వెళుతున్నారు. సత్యనారాయణ ఇటీవల కాలం వరకు గుడివాడ డిపో లో సిఐ గా పనిచేసారు.తిరిగి గుడివాడ డిపో ఇంచార్జి మేనేజర్ గా బాధ్యతలు తీసుకోనున్నారు.

# సంపాదకీయం

## జగన్ ఢిల్లీ టూర్ లేనట్లేనా ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢిల్లీ టూర్ అంటూ ఈ మధ్యనే పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఆయన సడెన్ గా హస్తినకు ఎందుకు వెళ్తున్నారు అని మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటు యూ ట్యూబ్ చానల్స్ లో కూడా హాట్ హాట్ డిస్కషన్ సైతం సాగింది. జగన్ కేంద్ర పెద్దల అపాయింట్మెంట్ కోరారని తానే వచ్చి కలుస్తాను అని చెప్పారని దాంతో ఎట్టకేలకు అది కుదిరింది అని రకరకాలుగా ప్రచారం సాగింది. మరో వైపు తన పార్టీ వారి మీద కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న క్రమంలో జగన్ కేంద్ర పెద్దలను కలుస్తున్నారు అని వైసీపీ వ్యతిరేక మీడియాలో వార్తలు వస్తే కేంద్ర పెద్దల అవసరాల కోసమే జగన్ తో చర్చలు జరిపేందుకు పిలిపించుకుంటున్నారు అన్నది వైసీపీ అనుకూల మీడియా యూ ట్యూబ్ చానళ్ళలో వచ్చిన కథనాలుగా ఉన్నాయి. సరే వీటిలో ఏది నిజం ఏది కాదు అన్నది పక్కన పెడితే ఇంతకీ జగన్ ఢిల్లీ టూర్ ఉందా లేదా అన్నదే పెద్ద చర్చగా ఉందిపుడు. నిజానికి వైసీపీ నుంచి జగన్ ఢిల్లీ టూర్ మీద ఎటువంటి అధికారిక సమాచారం అయితే లేదు, వైసీపీ ఎంపీలు కానీ పార్టీ నేతలు కానీ ప్రైవేట్ సంభాషణలలో కూడా ఈ విషయం ఎక్కడా చెప్పినట్లు కూడా లేదు, కానీ జగన్ ఢిల్లీ టూర్ ఖాయమని ఇక రేపో మాపో అన్నట్లుగా పెద్ద ఎత్తున సాగిన ప్రచారం అయితే ఇపుడు ఒక్కసారిగా ఆగిపోయింది. ఈ మధ్యలో నరేంద్ర మోడీ ఏపీ రావడం, భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించి వెళ్ళిపోవడం జరిగిపోయాయి. ఆయన వెళ్తూ వెళ్తూ పవన్ లోకేష్ ల మీద అభిమానం చూపించడం కూడా చర్చనీయాంశం అయింది. ఇవన్నీ పక్కన పెడితే జగన్ ఢిల్లీ టూర్ ఇంతకీ ఉందా లేదా అన్నదే అంతా ఆలోచిస్తున్న విషయం. అయితే ఇక్కడ జగన్ ఢిల్లీ టూర్ నుంచి రెండు రకాలైన వార్తా కథనాలు వచ్చాయి. ఒకటి కేంద్ర పెద్దలే ముఖ్యమైన బిల్లుల విషయంలో మద్దతు కోసం జగన్ ని పిలిపుంచుకుంటున్నారు అని వచ్చింది. రెండవది జగన్ తానే అపాయింట్మెంట్ కోరారు అన్నది. ఇక మొదటిది అయితే ఇప్పట్లో బీజేపీ పెద్దలతో జగన్ భేటీ ఉండకపోవచ్చు అని అంటున్నారు. ఎందుకంటే డీలిమిటేషన్ బిల్లు విషయంలో కాషాయ పెద్దలు పునరాలోచనలో పడ్డారు అని అంటున్నారు. పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన ఈ బిల్లు విషయంలో సరిపడా ఎంపీల మద్దతు ఇంకా చిక్కలేదని అంటున్నారు. దాంతో పాటు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల గడువు కూడా తొందరలో ముగుస్తోంది కాబట్టి ఈ సెషన్ లో లేనట్లే అని అంటున్నారు. దాంతో విపక్షాలతో బీజేపీ పెద్దల సంప్రదింపులకు కూడా బ్రేక్ పడింది అని అంటున్నారు. ఆ లెక్కన జగన్ ఢిల్లీ టూర్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. ఇక జగన్ ఢిల్లీ టూర్ మీద రెండవ విషయం కూడా ప్రచారంలో ఉంది. ఆయనే స్వయంగా కేంద్ర పెద్దల అపాయింట్మెంట్ కోరారు అని వైసీపీ వ్యతిరేక మీడియా ప్రచారంలో ఉంది. మరి అదే నిజం అని అనుకుంటే కేంద్ర పెద్దలు అపాయింట్మెంట్ ఇస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఏపీకి తాజాగా వచ్చి బాబు పవన్ లతో ఆల్ ఈజ్ వెల్ అని చెప్పి వెళ్లిన మోడీ ఇపుడు జగన్ కి అపాయింట్మెంట్ ఇస్తారా అన్నది కూడా మరో చర్చ. కూటమి పార్టీలకు వైసీపీకి మధ్య ఏపీలో ఉప్పు నిప్పులా పరిస్థితి ఉంది. అందువల్ల అది జరిగే పనేనా అన్నది అంతా ఆలోచిస్తున్నారు. అయితే స్వామి కార్యం స్వకార్యం అన్నట్లుగా డీలిమిటేషన్ బిల్లుల మీద భేటీ అయితే ఒకేగా ఉండేది కానీ అది ఇప్పట్లో అయ్యేది కాదని అంటున్నారు. మొత్తానికి చూస్తే జగన్ ఢిల్లీ టూర్ అన్నది ఎపుడు అంటే అసలు అది ఉందా అంతా మీడియా సృష్టి కదా అని వైసీపీ నేతల నుంచి రియాక్షన్ వచ్చినా రావచ్చు. సో అదన్న మాట మ్యాటర్.

## సేవే అసలైన సంపద.. విద్యార్థులకు చేయూతనిచ్చిన మణి యాదవ్

**చంద్రగిరి ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సేవా కార్యక్రమాలతో మనిషి జీవితం సార్థకమని,మానవసేవయే మాధవ సేవ అని మాజీ జూపార్కు డైరెక్టర్ మణి యాదవ్ అన్నారు. సోమవారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి లోని అరిగిలవారిపల్లె లోని అంగన్వాడి కేంద్ర,ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు, నోటు పుస్తకాలు,పలకలు, పెన్నులను,మణి యాదవ్ వితరణ చేయగా,అదేవిధంగా పనపాకం పేట అంగన్వాడీ కేంద్రంలో పలకలు,ప్రాథమిక పాఠశాలకు ర్యాక్ ను, తిరుపతి కొర్లగుంటలోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ధర్మకర్త జవ్వాజి సాంబయ్య, భాగ్యలక్ష్మి దంపతులు వితరణ గా అందజేశారు.మణియాదవ్ మాట్లాడుతూ పంచాయతి లో ఉన్న పాఠశాలలో మా శక్తి మేరకు సహకారాన్ని అందస్తామన్నారు. పనపాకం పేట ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు కు వైట్ పెయింట్ వేయిస్తానన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పనపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎ.మంజువాణి,విశ్రాంత హెచ్.యం.అరిగిల రామచంద్రయ్యలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ శిరిడి సాయిబాబా మందిరం ధర్మకర్త జవ్వాజి సాంబయ్య, భాగ్యలక్ష్మీ,మణి యాదవ్ ల ఆధ్వర్యంలో చంద్రగిరి మండలం పనపాకం పంపచాయతిలోని అరిగిలవారిపల్లె అంగన్వాడీకి, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పనపాకం పేట అంగన్వాడీలోని చిన్నారులకు పలకలు,ప్రాథమిక పాఠశాలకు ఆరడుగుల రాక్ ను పంపిణీ చేశారన్నారు.ఇలా ప్రతి సంవత్సరం చేస్తున్నారని వారు తెలిపారు.పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలిచారని వారు ప్రశంసించారు. విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ ఆనవాయితీగా చేస్తున్నారని వారు కొనియాడారు. డబ్బులు అందరి దగ్గర ఉంటాదని అయితే సమాజానికి సేవ చేసే గునం ఉండాలని వారు అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పానేటి చెంగల్రాయులు,వైస్ యంపిపి, వెంకటరత్నం ,మాజీ సర్పంచ్ కె.గోపాల్,డిల్లీ, అరిగిలవారిపల్లె ప్రాథమిక పాఠశాల హెచ్.యం.అనుసూయ,పనపాకం పేట,హెచ్.యం సురేష్, ఉపాధ్యాయులు చలపతి, చిట్టిబాబు,అశ్వని,అంగన్వాడి వర్కర్స్ క్రిష్ణ కుమారి,శాంతి, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ మోసపూరిత విధానాలలో మార్పు కావాలి!

**మార్పుకై మరో ప్రజా ఉద్యమనికి ప్రజలు సిద్ధం కావాలి !!**

**సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి..జి.కోటేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం మోసపూరిత విధానాలు విడనాడి ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేని పక్షంలో మీ ప్రభుత్వాన్ని ఇంటిదారి పట్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం స్థానిక 47వ డివిజన్ పార్టీ జనరల్ బాడీ సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి ఎన్.సూరిబాబు అద్యక్షతన జరుగగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని నరేంద్రమోడీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఎప్పటి వరకు ఏ ఎన్నికలలో వారు ఇచ్చిన హామీలని పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ, కేవలం ప్రజల భావోద్వేగాలతో రెచ్చగొడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ కాలం సాగదీస్తున్నారన్నారు, ఇప్పటికైనా నరేంద్ర మోడీ హామీ మేరకు విదేశీ బ్యాంకులలో నిల్వ ఉన్న డబ్బును వెనక్కి తీసురావాలని, నోట్ల మార్పిడి ద్వారా నల్ల ధనాన్ని వెనక్కి తీసుకోని వస్తున్న హామీ ఏమైందని, సంవత్సరానికి ఇస్తాను అన్న 2 కోట్ల ఉద్యోగాల ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రభుత్వ వ్యవస్థలను వారి జేబు సంస్థలుగా చేసుకోగా, స్వతంత్రం వ్యవహరించాల్సిన అధికారులు బిజెపి పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తూ దేశంలో పెరిగిన ఆర్థిక సమానతలు , విద్య, ఉపాధి అవకాశాల కల్పన, దళితులపై దాడులు, మహిళలపై హత్యాచారాల పై ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు చర్యలు చేపట్టడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం మేము ఏది తక్కువ కాదు అన్నట్లు మహిళలకు ప్రతి నెల ఇస్తానన్న 1500 రూపాయల ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు 3 వేల నిరుద్యోగ భృతి ఏమైనదని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా పాలక పక్షాలు ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా పాలన చేయలేక పోతే ప్రజలను చైతన్యపరచి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పాలకుల మొండి వైఖరిని మారుస్తామని లేని పక్షంలో రానున్న కాలంలో పాలక పక్షాన్నే మార్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 15 వరకు నగర వ్యాప్తముగా ప్రజా చైతన్య పాదయాత్రలు సిపిఐ పక్షనా నిర్వహిస్తున్నమని. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు బాగస్వాములై కార్యక్రమని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో 47వ డివిజన్ కార్యదర్శిగా ఉన్న ఆర్.మైఖేల్ స్థానంలో రేడాపోగు ప్రభుదాస్ ను ఎన్నుకోవడం జరిగిందని. సుదీర్ఘ కాలం డివిజన్ కార్యదర్శిగా పనిచేసిన మైకేల్ సేవలు డివిజన్ పార్టీకి బలోపేతం చేశాయని అదే ఒరవడిని నూతన కార్యదర్శి కూడా కొనసాగించి పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలనీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, డివిజన్ సహాయ కార్యదర్శి ప్రత్తిపాటి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

**బ్రహ్మాకుమారీస్ వారిచే 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞ మహా ఉద్యమం**




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు, దేశ యువత ఆరోగ్యంగా ఉండేందుకు ప్రధాని మోది పిలుపునిచ్చిన నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఎన్డీయే కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు.. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, గాయత్రి పరివార్ శాఖ, బ్రహ్మాకుమారీస్ సంస్థతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగాబ్రహ్మకుమారి సింధూలత మాట్లాడుతూ యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా వారిలో స్ఫూర్తి నింపేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్ ఒక సమగ్ర ప్రచార కార్యక్రమంగా నిలుస్తోంద న్నారు.ఆగస్టు 6 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారిస్ వారందరూ కలిసి పదికోట్ల మందితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించే కార్యక్రమాన్ని తలపెట్టారు.దేశ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోదీ రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు.. ప్రతి ఒక్కరూ ఈ ప్రతిజ్ఞ చేసి ఆరోగ్యకరమైన విలువలతో కూడిన సమాజానికి నాంది పలకాలన్నారు.అనంతరం స్థానిక యువత , మరియు సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో బీ కే వసుంధర, బీ కే మాలకొండయ్య , బీ కే రాజా,గాయత్రి పరివార్ వన్ టౌన్ శాఖ బాయన హేరంబ కుమార్, జోగి రాజ్ పురోహిత్, మాజీ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అవ్వారు శ్రీనివాసరావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బలివాడ పట్నాయక్, జనసేన నాయకులు బొల్లేపల్లి కోటేశ్వరరావు,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# కేదారేశ్వరపేట రైతు బజార్ లో తక్కువ ధరకు బియ్యం కౌంటర్ ప్రారంభం.

**వూపిరి పీల్చుకొంటున్న సామాన్య వినియోగదారులు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరి సాగు లో ఆంధ్రప్రదేశ్ ని అన్నపూర్ణ గా అభివర్ణించారు పెద్దలు. రైతులను అన్నదాతలుగా కూడా పిలవడం ఆనవాయితీగా వస్తోంది. అలాంటి రాష్ట్రంలో రైతులకే అందుబాటులో లేనంతగా బియ్యం ధరలు పెరిగాయని గ్రహించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం నేడు సాహసోపేత నిర్ణయం తీసుకుంది. మిల్లర్లు సహకారాన్ని అందించారు. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలకు వూరట కలిగిస్తూ తక్కువ ధరకు



నాణ్యమైన బియ్యాన్ని రైతు బజారుల్లో అమ్మకాలు ప్రారంభించడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం రైతు బజారులో తక్కువ ధరకే బియ్యాన్ని అమ్మకాలు లాంఛనంగా ప్రారంభించారు.ఎల్ ని నో ప్రభావం వంక చూపుతూ... బహిరంగ మార్కెట్ లో నేడు నాణ్యమైన బియ్యం కిలో రూ 65 నుండి 70 కి అమ్ముతున్నారు. నేడు రైతు బజారులో ...కిలో రూ 52....,50 లకే నాణ్యమైన బియ్యం అందుబాటులో కి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 130 రైతు బజారుల్లో 500 మంది రైస్ మిల్లర్లు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకే బియ్యం అమ్మకాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం కూడా కేదారేశ్వరపేట, రైతు బజార్ లో తక్కువ ధరకు బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రత్యేక విక్రయ కౌంటర్ ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి సోమవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా కౌంటర్ లో చేపట్టిన ఏర్పాట్లు పరిశీలించి బియ్యం పంపిణీ చేశారు.. కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందిస్తోందని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ ఆర్ ఐ శ్రీనివాస్, ఈ ఓ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..

## వించిపేట ప్రజలకు రైతుబజారు ప్రారభించేందుకు

# చర్యలు చేపట్టాలి జి.కోటేశ్వరరావు వినతి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వించిపేట ప్రజలకు రైతుబజారుని అందుబాటులోకి తీసుకోని రావాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం గ్రీవెన్స్ డే సందర్భముగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే పాతబస్తీ, వించిపేట ప్రాతంలోని ప్రజలకు అందుబాటులో తక్కువ ధరకు నాణ్యమైన తాజా కూరగాయలు అందించేందుకు 2017 లో అప్పటి నగరపాలక సంస్థ పాలక పక్షం వారు 40 లక్షల అంచనా వ్యయంతో జి౦1 ప్రాతిపదికన మొదటి అంతస్థు వ సేవ కేంద్రానికి, గ్రౌండ్ ఫ్లోర్ రైతు బజార్ కు నిర్మాణానికి శంకుస్థాపన చేసి తరువాత కాలంలో నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగింది. మొదటి అంతస్థును గతంలోని వైసిపి ప్రభుత్వం సచివాలయాలకు కేటాయించి అందుబాటులోకి తీస్కొని వచ్చినప్పటికీ, రైతు బజార్ కి ఉద్దేశించిన గ్రౌండ్ ఫ్లోర్లో మాత్రం రైతు బజారు షాపులకు లబ్దిదారులను ఎంపిక చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నేటికీ రైతు బజారులో షాపులు కేటాయింపులు జరుగక రైతుబజారు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ ప్రాంగణం నిరుపయోగంగా మారి సాయంత్రం వేళ అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిన పరిస్థితి కలెక్టర్ కి వివరించడం జరిగిందని దానిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిదని తెలియజేసారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి రైతు బజారు షాపులకు లబ్దిదారులను గుర్తించి వారికి తక్షణమే షాపులను కేటాయించి రైతు బజారు ప్రారంభానికి అధికారులను చర్యలు చేపట్టాలని లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిపిఐ పార్టీగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, స్థానిక డివిజన్ కార్యదర్శులు బోరా రామకృష్ణ, మోక దుర్గారావు, పైడి కత్తులు రాము తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ కోచ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ కి సత్కారం





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ క్రీడా విభాగము పరధిలోని రాణి గారి తోట జిమ్ నందు జిమ్ కోచ్ గా విధులను నిర్వహిస్తున్న మహమ్మద్ జాఫర్ సాధిక్ ఆదివారం భీమవరం లో జరిగిన మూడు అంతర్ జిల్లాల శరీర సౌష్టవము ,బాడీ బిల్డింగ్ పోటీలలో మన జిల్లా నుండి పాల్గొని రెండు బంగారు పతకము సాధించినందుకు గాను, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ వారు అతను పలు విజయాలను సాధించాలని కోరుకుంటూ.. కృష్ణలంక పరిసర ప్రాంత యువతకు నగర పాలక సంస్థ జిమ్ లలో మంచి శిక్షణ ఇచ్చే కోచ్ గా ఆదర్శముగా నిలవాలని విజయవాడ నగర పాలక సంస్థ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా. ఏ. శ్రీధర్ సత్కరించారు.

## లింగం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని 45వ డివిజన్ సితార సెంటర్ జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శబాధిత శంకర్ , పారిశ్రామికవేత్త గునుకుల పుల్లయ్య , బెస్ట్ హాస్పిటల్ చైర్మన్ కొండవీటి సంతోష్ కుమార్ , కుప్పిరెడ్డి సూర్యనారాయణ మూర్తి , మాజీ కార్పొరేటర్లు మహదేవపు అప్పాజీరావు , మరుపిల్ల రాజేష్ , పాల్గొని కేక్ కట్ చేసి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిరిపురం జోషికిరణ్, మద్రి శివకృష్ణ, సంకాబత్తుల దుర్గారావు, ఉప్పాడ దుర్గారావు, పిడుగు రమణ, మంగం రాంబాబు, అడ్డగర్ల రమణ, మణికొండ సాయి, నాగరాజు, నూకరాజు, పెద్దిరెట్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026 ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించాలి: కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగర పరిధిలో ఇంటింటి ఓటర్ల ధృవీకరణ (హౌస్ టు హౌస్ వెరిఫికేషన్) ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఈ ప్రక్రియ అనంతరం రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలు నగర పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ , ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కార్యాలయాలలో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ప్రతి ఓటరు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, వయస్సు, లింగం తదితర వివరాలు సరిగా నమోదయ్యాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ఒకవేళ ఓటర్ల వివరాలలో ఏవైనా తప్పులు ఉన్నా, పేర్లు చేర్చుకోవాల్సి ఉన్నా, తొలగింపులు, సవరణలు చేయించుకోవాల్సి ఉన్నా లేదా ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత బూత్ లెవెల్ అధికారి ని సంప్రదించి నిర్ణీత దరఖాస్తు ద్వారా తెలియజేయాలని కోరారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు తెలియజేయడానికి ఆగస్టు 30, 2026 చివరి తేదీ అని కమిషనర్ తెలిపారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా సంబంధిత బీఎల్వోను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

**మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరి బాధ్యతని మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయరు రాయన భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. సోమవారం పిళ్ళా సూరిబాబు- శ్రీమతి నాగమణి, పోతిన ఉపేంద్ర- శ్రీమతి పద్మ , దంపతుల ఆధ్వర్యంలో 48వ డివిజన్ చిట్టినగర్ బంగారయ్య కొట్టు సెంటర్ పై భాగం నుండి మేళతాళాలతో అర్చక స్వామి మంత్రోచరణతో కనకదుర్గమ్మకు వారాహి దేవి అమ్మవారి అవతారం కోలాటం తో ఆషాఢ మాస సారె కార్యక్రమాన్ని నిర్వహించారు . పెద్ద ఎత్తున నగరోత్సవంగా వెళ్లి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మాజీ మేయరు రాయన భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్టినగర్, బంగారయ్య కొట్టు సెంటర్ ఆంజనేయ వాగు, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదగా ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ కు సారీ సమర్పించారు, తొలిత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో అమ్మవారి సారే ఊరేగింపు జై దుర్గా జై జై దుర్గా అనే నామస్మరణతో నగర పురవీధుల గుండా ఆధ్యాత్మిక శోభతో నగర పురవీధులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సీరం వెంకట్రావు, మజ్జి శ్రీను, మాజీ వడ్రి కార్పొరేషన్ డైరెక్టర్ దేరంగుల రమణ , బిజెపి జిల్లా సెక్రెటరీ పైల సురేష్, దేవర మురళి, అయితా కృష్ణ కిషోర్ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి తొత్తడి వరలక్ష్మి కిషోర్,చిచ్చా,కోల రజిని, రామకృష్ణ,బంక రమణ, దుక్క హరి భాస్కరరావు పోతిన అప్పారావు,పోతిన శివ, పోతిన నాగేశ్వరరావు, హేమ మరియు పోతిన సూరిబాబు, సుజాత పోతిన రాజు సంతోషి పోతిన లోకమాన్ దుర్గాసి లోకేష్ , దుర్గాసి ఎంకన్న మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం సారెను అందజేసిన డౌన్ సెంటర్ మ హిళలు



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3( వార్త ప్రభ )** ఆషాడ మాసం సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలో పడమట బజార్ మాలపల్లి లోని మహిళలందరూ శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాస సారే సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా మహిళలందరూ పెద్ద ఎత్తున డౌన్ సెంటర్ నుండి అమ్మవారి ఆలయం వరకు సారె తీసుకొని వెళ్ళగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారికి సారే సమర్పించడం జరిగినది మరియు సుమారు 400 మంది మహిళలకు ఆలయ అధికారులు భోజన వసతిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కర్లకోటేశ్వరి ఫాతిమా, అలేఖ్య ముక్కు సీతమ్మ జొన్నలగడ్డ మహాలక్ష్మి, మందలపు రాణి, తాడపునేని అరుణ రమ్య, వెంకటరమణ, జొన్నలగడ్డ భవాని, కలక అచ్చాలు, కలక నాగమణి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## రైతు బజార్‌లో సబ్సిడీ ధరలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాభావ పరిస్థితుల కారణంగా మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం ఉదయం మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ వద్ద ఉన్న రైతు బజార్‌లో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర సబ్సిడీ ధరలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగాయని, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడకుండా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో సబ్సిడీ ధరలకు బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో స్టీమ్ రైస్ కిలో రూ.62 నుంచి రూ.65 వరకు, రా రైస్ కిలో రూ.58 వరకు విక్రయిస్తుండగా, ప్రభుత్వం స్టీమ్ రైస్‌ను కిలో రూ.52కు, రా రైస్‌ను కిలో రూ.50కు అందిస్తోందన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి నెలకు 10 కిలోల బియ్యం అందజేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మిర్చి, పొగాకు, మామిడి, ఆక్వా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతిసారీ ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన సహాయాన్ని అందించిందన్నారు. గతంలో కందిపప్పు, ఉల్లిపాయలు, టమాటాలు తదితర నిత్యావసర వస్తువులను కూడా సబ్సిడీ ధరలకు అందించి మార్కెట్ ధరలను నియంత్రించినట్లు తెలిపారు. అవసరమైతే వంటనూనె వంటి నిత్యావసర వస్తువులను కూడా ప్రజలకు అందుబాటు ధరల్లో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధరల నియంత్రణకు ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. గతంలో రేషన్ బియ్యంపై వినియోగదారులకు మంచి అభిప్రాయం ఉండేది కాదని, దీంతో చాలామంది మార్కెట్‌లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సి వచ్చేదన్నారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్స్‌తో సంప్రదించి ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మార్కెట్ ధరతో పోలిస్తే కిలోకు సుమారు రూ.15 తక్కువ ధరకు బియ్యం అందిస్తున్నామని, ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి నెలకు 10 కిలోల బియ్యం అందించడం ద్వారా ఒక్కో కుటుంబానికి సుమారు రూ.150 వరకు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం అయినప్పటికీ పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్న ఆయన, ఈ కార్యక్రమానికి సహకరించిన రైస్ మిల్లర్స్‌ను అభినందించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సబ్సిడీ ధరలకు అందిస్తున్న నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలపై పెరుగుతున్న బియ్యం ధరల భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. మార్కెట్‌లో 10 కిలోల బియ్యం ధర రూ.650 నుంచి రూ.670 వరకు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ.520కే అందించడం ద్వారా ప్రతి కుటుంబానికి గణనీయమైన ఆర్థిక ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రైస్ మిల్లర్స్‌ను అభినందించిన బండి రామకృష్ణ, సామాన్య ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాన్ని ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్ బాబు, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహర్ బాబా, కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, తలారి సోమశేఖర్, కే సుశీల, మాదివాడ రాము, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల రక్షణకై

## "జీవానా స్మార్ట్" ను విడుదల చేసిన బాయర్




**అనంతపురం, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డౌనీ మిల్ద్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబుమాట్లాడుతూఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డౌనీ మిల్ద్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవుతున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిందన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

# పెరుమాళ్ళపాడు గ్రామంలో అగ్ని ప్రమాదం

## తహాశీల్దార్ మస్తానయ్య పరామర్శ





**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** పెరుమాళ్ళపాడు గ్రామం నందు నిన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఇళ్ళు పూర్తిగా తగలబడిపోయినవి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. శ్రీయుత చేజర్ల మండల తహాశీల్దారు మస్తానయ్య బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకొని ప్రభుత్వం తరపున తక్షణ సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి ?10,000/- నగదు రైస్ ప్యాకెట్ మరియు నిత్యావసర కూరగాయలను అందజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వ సహాయం అందిస్తామని తహాశీల్దారు మస్తానయ్య భరోసా ఇచ్చారు.

# ప్లాస్టిక్‌కు గుడ్‌బై... క్లాత్ బ్యాగులకు స్వాగతం

## 'స్వచ్ఛ కృష్ణ - అమృత కృష్ణ' క్లాత్ బ్యాగులను ఆవిష్కరించిన కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హిత జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో రూపొందించిన 'స్వచ్ఛ కృష్ణ - అమృత కృష్ణ' క్లాత్ బ్యాగులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించి, వాటికి ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగులు, గ్లాస్ వాటర్ బాటిళ్లను ఉపయోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఖాదీ బోర్డు, భూమి సంస్థ ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా డ్వాక్రా మహిళలకు శిక్షణ అందించి, అనంతరం ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పమిడిముక్కల మండలం వీరంకిలాకు ప్రాంతంలో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ యూనిట్‌లో మహిళలతో క్లాత్ బ్యాగులు, ప్రసాదం బ్యాగులు తయారు చేయించి ఉపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఖాదీ బోర్డు జిల్లా అధికారి శ్రవణ్ కుమార్ చొరవతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ క్లాత్ బ్యాగులను జిల్లాలోని రైతు బజార్లకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో షాపులు, కిరాణా దుకాణాల్లో కూడా క్లాత్ బ్యాగుల వినియోగాన్ని విస్తరించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భూమి సంస్థ అధ్యక్షులు జువ్వనపూడి వాసుబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాదీ బోర్డు, భూమి సంస్థ ప్రతినిధులు, ఫీల్డ్ ఆఫీసర్ కేవీబీఐ బాల రేణుకయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం.

- రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర పథంలో నిలిపేలా కూటమి కృషి
- వైసీపీ అరాచకాన్ని గుర్తించి 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
- అభివృద్ధిని అడ్డుకునేలా వ్యవహరించే వారికి గుణపాఠం తప్పదు
- మచిలీపట్నంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను ప్రజలందరికీ తెలియజేయడమే లక్ష్యంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు దాదాపు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్లో పాలన ప్రారంభించాం. ఐదేళ్లు కష్టబడి రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. ఆదాయం పెంచుకుంటూ వృద్ధిలో నడిపించాం. 2019 ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. దాడులు, దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారు. వైసీపీ అరాచకాన్ని ఇంక భరించలేమని ప్రజలంతా ఏకమై కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా ఉన్నప్పటికీ ఆదాయం తక్కువగా ఉంది. దీనికి తోడు జగన్ రెడ్డి అరాచకం, అప్పుల కారణంగా ఆదాయం మొత్తం ఉద్యోగుల జీతాలకు, అప్పులకే సరిపోతోంది. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షత చాటుకుంటూ.. పాలన సాగిస్తున్నారు. ఆపెద్దయాదరలో 424 మందికి రూ.18.86 లక్షలు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. తల్లికి వందనం పథకం ద్వారా 188 మందికి రూ.28.20 లక్షలు అందించాం. అన్నదాత సుఖీభవ ద్వారా 258 మందికి రూ.52.98 లక్షలు ప్రయోజనం చేకూర్చాం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా 16 మందికి లబ్ధి చేకూర్చాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా 16 మందికి రూ.2.40 లక్షలు అందించాం. ఇలా అనేక పథకాలు అమలు చేశాం. కొత్త పెన్షన్లు కూడా గుర్తించి అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4000 పెన్షన్లు అందిస్తున్నాం. దాదాపు 64 లక్షల మందికి ఏడాదికి రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మరో 8 లక్షల కొత్త పెన్షన్లు త్వరలోనే మంజూరు చేయబోతున్నాం. రాష్ట్రంలో పెన్షన్ల కోసం చేసిన ఖర్చుతో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసేయొచ్చు. అయినప్పటికీ ప్రజా సంక్షేమం కూడా ముఖ్యమేనన్న ఉద్దేశ్యంతో పెన్షన్లు అందిస్తున్నాం. పూర్తిగా బెడ్ రిడెన్ అయిన వారికి ఏకంగా రూ.15 వేలు అందిస్తున్నాం. గతంలో జగన్ రెడ్డి రైతులకు కేంద్రం సొమ్ముతో కలిపి రూ.13వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కానీ నేడు అన్నదాత సుఖీభవతో ప్రతి రైతుకు రూ.20 వేలు చొప్పున అందిస్తున్నాం. ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ తల్లికి వందనం ద్వారా రూ.10,500 కోట్లు అందించాం. కొన్ని కుటుంబాల్లో ఐదారు మందికి కూడా తల్లికి వందనం జమ అయింది. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు సదుపాయం కల్పించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం. కొన్ని విపత్కర పరిస్థితుల కారణంగా యాదర రోడ్డు నిర్మాణ పనులు జాప్యమవుతున్నాయి. త్వరలోనే టెండర్లు పిలిచి పనులన్నింటినీ పూర్తి చేస్తాం. కూటమి అధికారంలోకి వచ్చాకే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మంచినీరు, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజీపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించి చూపిస్తాను. ప్రతి సమస్యనూ అధికారులతో మాట్లాడి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు , మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని చిన్నాపురం మాజీ సర్పంచి గోపాల్ రావు, కృష్ణమూర్తి ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ చేరుతున్న కూటమి సంక్షేమం

## - చంద్రగిరిలో గౌస్ బాషా ఆధ్వర్యంలో విస్తృతంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం



**చంద్రగిరి, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగిరి పట్టణంలోని 136వ బూత్ నుంచి 142వ బూత్ వరకు సోమవారం "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని క్లస్టర్ ఇన్‌చార్జి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు తెలియజేస్తూ, వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా గౌస్ బాషా మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, పనులు చేసి చూపించే ప్రభుత్వం" అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి చేరవేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించిన గౌస్ బాషా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు సమన్వయంతో ప్రతి ఇంటిని సందర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మరింత సాన్నిహిత్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపి, మంగాపురం భాస్కర్, శంకర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# పెరుమాళ్ళ పాడు లో సర్ ప్రక్రియ పరిశీలన పై సందిగ్ధత

## ఇటీవల సంబంధిత అధికారులకు సర్ ప్రక్రియ పై గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రం.



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని పెరుమాళ్ళ పాడు గ్రామ పంచాయతీలో సర్ ప్రక్రియ సజావుగా జరగడం లేదని గ్రామస్థులు పలసాని ఈశ్వర్ రెడ్డి ఇటీవల జూన్ 21వ తేదీన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంబంధిత అధికారులు ఆ ఫిర్యాదును పట్టించుకోకపోవడంతో ఆయన స్వయంగా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ కు మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు అలాగే జిల్లా కలెక్టర్ కు మెయిల్ ద్వారా సర్ ప్రక్రియ పెరుమాళ్ళ పాడు లో సజావుగా జరగలేదనే ఫిర్యాదును పంపడం జరిగినది. అయితే దీనికి సంబంధించి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ నుండి స్థానిక తహసీల్దారు కార్యాలయము నకు ఇటీవల పలసాని ఈశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు పై త్వరితగతిన విచారించి వాస్తవాలు పరిశీలించి పూర్తి నివేదిక పంపాలని సూచించినట్లు ఫిర్యాదుదారుడి పలసాని ఈశ్వర్ రెడ్డి ఇచ్చిన కథనం మేరకు తెలుస్తున్న సమాచారం. గ్రామస్తుల కథనం మేరకు ఇక్కడ ఉన్న పెళ్లి అయిన వారు ఈ గ్రామం గత 15 సంవత్సరాలు క్రితం వెళ్లిపోయిన వారి ఓట్లు పూర్తిగా తొలగించాలని ఈ పంచాయతీ లో వారికి ఇప్పటికీ ఓట్లు ఉండడం ఏమిటని వెంటనే వీటి పైన విచారణ చేయాలని మేము వినతి పత్రాలు అందజేయడం జరిగినదని దీనిపై ఎలాంటి స్పందన లేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

# చేజర్ల ఆదూరుపల్లి ఎస్టీ పెరుమళ్ళపాడు లో తల్లిపాలు వారోత్సవాలు



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** స్త్రీ మరియు శిశు సంక్షేమ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 7 తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించబడుచున్నవి. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చేజర్ల ఒకటవ సెంటర్ ఆదూరుపల్లి ఎస్టీ కాలనీ పెరుమాళ్ళ పాడు అంగన్వాడీ కేంద్రాల నందు తల్లులందరికీ తల్లిపాలు ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని ముర్రుపాలు మొదటి టీకా లాగా చేస్తాయని ముర్రుపాలు నందు కొలస్ట్రం అనే వ్యాధినిరోధక శక్తిని ఇచ్చేటువంటి పదార్థం ఉంటుందని దీనివల్ల బిడ్డ పూర్తి వ్యాధి నిరోధక శక్తిని కలిగి మెదడు అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని తల్లులందరికీ తెలియపరిచారు. ఆరునెలలు కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టించాలని తదుపరి అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని గర్భవతులు బాలింతలు మరియు తల్లులు అందరికీ తెలియజేసారు. తల్లిపాలు పోతపాలు రెండిటికీ గల లాభనష్టాలను తల్లిలందరికీ సూచించారు. ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్ ఎం పద్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య మరియు మానసిక వికాసం పై విద్యార్థులకు తగు సూచనలు



**రెడ్డిగూడెం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మండలంలోని ప్రతి ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ఈరోజు నుండి 3 రోజులపాటు నిర్వహిస్తున్న 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య మరియు మానసిక వికాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు ప్రత్యేకమైన సూచనలు ఇవ్వటానికి కౌన్సిలర్ కే . మధులత ప్రత్యేకమైన క్లాసులు తీసుకున్నారు . ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పి రమేష్ బాబు మరియు క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఐ. ధర్మశీల పాల్గొని విద్యార్థులకు కౌన్సిలర్ చెప్పేటువంటి సూచనలు ప్రతి ఒక్క విద్యార్థి అవలంబించి ఆరోగ్య మరియు జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని సూచనలు అందించారు .

# ఆరోగ్య మరియు మానసిక వికాసం పై విద్యార్థులకు తగు సూచనలు



**రెడ్డిగూడెం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)):**మండలంలోని ప్రతి ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ఈరోజు నుండి 3 రోజులపాటు నిర్వహిస్తున్న 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య మరియు మానసిక వికాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు ప్రత్యేకమైన సూచనలు ఇవ్వటానికి కౌన్సిలర్ కే . మధులత ప్రత్యేకమైన క్లాసులు తీసుకున్నారు . ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పి రమేష్ బాబు మరియు క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఐ. ధర్మశీల పాల్గొని విద్యార్థులకు కౌన్సిలర్ చెప్పేటువంటి సూచనలు ప్రతి ఒక్క విద్యార్థి అవలంబించి ఆరోగ్య మరియు జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని సూచనలు అందించారు .

## శాకంభరీ ఉత్సవాల దాతలకు శ్రీ అమ్మవారి ప్రత్యేక దర్శనం, వేదాశీర్వచనం

● పెద్ద రాజగోపురం వద్ద దాతలకు ధన్యవాదాలు తెలిపిన ఆలయ చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్ ● కూరగాయలు, పండ్లు విరాళంగా అందించిన దాతల సహకారం ఎనలేనిదని కొనియాడిన ఆలయ యంత్రాంగం. ● దేవస్థానం కల్పించిన గౌరవం, దర్శన ఏర్పాట్లపై దాతల హర్షం. ● శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) పై ఇటీవల అత్యంత వైభవంగా ముగిసిన "శ్రీ శాకంభరీ మహోత్సవాలు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2026" సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణ అలంకరణ నిమిత్తం భక్తిశ్రద్ధలతో విరాళంగా కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లను అందించిన దాతలకు దేవస్థానం తరపున ప్రత్యేక దర్శనం, వేదాశీర్వచనం కల్పించారు.?ముందుగా నిర్ణయించిన ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు ఇంద్రకీలాద్రి కొండపై గల పెద్ద రాజగోపురం ముందున్న కళావేదిక వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మరియు కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ దాతలతో సమావేశమయ్యారు.దాతలను అమ్మవారి ప్రత్యేక దర్శనానికి తీసుకువెళ్లే ముందు, ఉత్సవాల విజయవంతానికి వారు అందించిన విశేష సహకారానికి ఆలయ యంత్రాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.?అనంతరం దాతలను, వారి కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనానికి తీసుకువెళ్లారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు దాతలకు, వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి శేషవస్త్రం, పవిత్ర తీర్థప్రసాదాలు అందజేసి గౌరవించారు.?ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మరియు ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు న భూతో న భవిష్యతి అన్నట్లుగా జరిగిన శాకంభరీ ఉత్సవాల్లో అమ్మవారిని రకరకాల కూరగాయలు, పండ్లతో అలంకరించడానికి దాతలు చూపిన భక్తితత్వం, అందించిన ఉదారత ఎనలేనిదని కొనియాడారు. దాతల సహకారంతోనే ఉత్సవాలు అత్యంత శోభాయమానంగా నిర్వహించగలిగామని తెలిపారు.?దేవస్థానం తమకు కల్పించిన ప్రత్యేక దర్శనం, బహూకరించిన గౌరవం పట్ల కూరగాయలు, పండ్లు విరాళంగా అందజేసిన దాతలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బడేటి ధర్మారావు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణతోనే జర్నలిస్టులకు మరింత నైపుణ్యం: డీఎస్పీ భక్తవత్సలం



**తిరుపతి, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాభివృద్ధికి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తిరుపతి టౌన్ డీఎస్పీ ఎం. భక్తవత్సలం అన్నారు. గత ఆదివారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొన్న మన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యులకు సోమవారం ఆయన సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి నైపుణ్యాల పెంపు, సామాజిక సేవ వంటి అంశాల్లో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులు సమయపాలన, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధానాన్ని అలవర్చుకోవడంతో పాటు కొత్త విషయాలను నిరంతరం నేర్చుకుంటూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. త్వరలో ప్రెస్ క్లబ్‌ను సందర్శించి సభ్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాలు, కుటుంబ సభ్యులు, విద్యార్థుల కోసం ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఫౌండర్ ప్రెసిడెంట్ తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే ప్రెస్ క్లబ్ వినూత్న కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు సాధించడం ఆనందదాయకమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వ్యక్తిత్వ వికాసం, వృత్తి నైపుణ్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో ఆఫీస్ మేనేజర్ అనిల్, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవి కుమార్, క్లబ్ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసిన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు.

## రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృత్తివెన్ను ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మండలం చిన పాండ్రక గ్రామంలో రైతులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని సోమవారం పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సంబంధిత సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను, శాస్త్రీయ పద్ధతులను అందిపుచ్చుకుని సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వ్యవసాయ అధికారులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు...

## రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవతో ముచ్చనపల్లిలో ఘనంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ




**రెడ్డిగూడెం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామంలో రెడ్డిగూడెం ఎమ్మార్వో ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, సామాజిక సేవకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జానపాటి వేణుగోపాల్ రెడ్డి, బెల్లంకొండ రాజా, నాదెళ్ల చెన్నకేశవరావు, కిలారు రాంబాబు, గోదా శ్రీనివాసరావు పాల్గొని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతి, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతుల మెరుగుదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు.రైతులకు సాగునీటి సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించడం, భూ హక్కులను పరిరక్షించడం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు.పట్టాదారు పాస్ పుస్తకం రైతు భూమిపై హక్కుకు గుర్తింపని, ఈ పుస్తకాల ద్వారా రైతులు బ్యాంకు రుణాలు పొందడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని ఆయన వివరించారు.మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నియోజకవర్గంలోని రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని నాగేశ్వరరెడ్డి కొనియాడారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.రైతు పక్షపాత ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచింది. రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గతంలో ఎన్నడూ చూడలేదు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది" అని నాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, రైతుల హక్కులను పరిరక్షిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.ముచ్చనపల్లి గ్రామంలోజరిగిన ఈ కార్యక్రమం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు చేస్తున్న కృషికి గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కరించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన ప్రజల వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కమిషనర్, గతంలో అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని శాఖాధిపతులతో సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, నగర పరిధిలోని ప్రతి సచివాలయంలో ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక తప్పనిసరిగా ప్రారంభం కావాలని, అక్కడికి వచ్చే ప్రజల వినతులను సకాలంలో స్వీకరించి సంబంధిత శాఖలకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు.మున్సిపల్ సేవల కోసం అందుబాటులో ఉన్న "పురమిత్ర" యాప్ లో నమోదవుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఒక శాఖ నుంచి మరో శాఖకు బదిలీ చేస్తూ కాలయాపన చేయకుండా, సంబంధిత శాఖాధిపతులు స్వయంగా స్పందించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 24 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలపై 5 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు 6, ఎస్టేట్ శాఖకు 5, పబ్లిక్ హెల్త్‌కు 2, రెవెన్యూ శాఖకు 2, స్పెషల్ సెల్‌కు 2, పీఓ-యూసీడీకి 1, హౌసింగ్‌కు 1 ఫిర్యాదు అందినట్లు కమిషనర్‌కు వివరించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్య మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, కె. శకుంతల, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్‌చార్జి) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్, కె. దుష్యంత్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్ ను విడుదల చేసిన బాయర్




**ఏలూరు, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:డౌనీ మిల్డ్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబుమాట్లాడుతూఎఫ్‌ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు.డౌనీ మిల్డ్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవుతున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిందన్నారు.ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

## మురుగునీటి సమస్యను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్లకు గుంటుపల్లి కాజీపేట వాసుల వినతి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 03(వార్తా ప్రభ ప్రతినిధి)**: మురుగు నీటిలో నివాసం ఉంటున్నామని, రోగాలు ప్రబలి అనారోగ్యాల పాలవుతున్నామని రక్షించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా కు ప్రజా సమస్య పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లి గ్రామ కాజీపేట వాసులు. ఖాజీపేట లో సమీపంలో గుంట ఇటీవల కురిసిన వర్షాలకు నిండిపోయి మురుగునీరు రోడ్లమీద చేరిందని, ఎన్ని రోజులైనా స్పందించే నాధుడు లేక ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రంలో తెలిపారు. దోమలు, కీటకాలు విపరీతంగా విపరీతంగా వ్యాపిస్తున్నాయని, పిల్లలు పెద్దలు అనారోగ్య పాలవుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటింటి కీ తెలుగుదేశం



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో 171వ మరియు 172 వ బూత్ ల లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన లో అభివృద్ధి సంక్షేమము ను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఉచ్చ వ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, జిల్లె పల్లి సుధీర్ బాబు మహమ్మద్ అజాద్, బూత్ కన్వీనర్,చింతల పాండవులు బూత్ కో కన్వీనర్, చింతల గోవర్ధన్, పెనుగొండ రామారావు, పెనుగొండ కొండలు, దొడ్ల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు...

## ప్రథమ చికిత్సతో ప్రాణాపాయం తప్పించవచ్చు

**రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రథమ చికిత్స అవగాహన**




**గొల్లపూడి ఆగస్టు 02 (వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రథమ చికిత్సతో ప్రాణాపాయం తప్పించవచ్చని తెలిపారు డాక్టర్ షేక్ జాన్ సైదా. రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, హెచ్‌డీఎఫ్‌సీ పరివర్తన్ మెడికల్ కేర్ యూనిట్ సహకారంతో ప్రథమ చికిత్స మరియు సీపీఆర్ పై గొల్లపూడి శాస్త్రా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ సుభాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డాక్టర్ జాన్ సైదా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్, ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను వివరించి, ఎలా చేయాలో విద్యార్థులకు చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ పరివర్తన్ ఎంసీయూ సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం సెక్షన్ పరిధిలో లైన్ మెయింటినెన్స్ వర్క్ మరియు న్యూ లైన్ ఏరెక్షన్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా మంగళవారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ డి.విశ్వేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కేసరపల్లి మొత్తం ఏరియా, ఎస్ ఎల్ విల్లాస్, జక్కుల నక్కలం హౌసింగ్ కాలనీ, కేసరపల్లి హౌసింగ్ కాలనీ, ఉప్పులూరు రోడ్డు, అప్పారావుపేట, బుద్ధవరం, అర్జెంపూడి, బూతుమిల్లిపాడు,ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు,వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.అదే విధంగా వ్యవసాయ కరెంటు ఉదయం 5:00 నుంచి 9:00 వరకు మరియు మధ్యాహ్నం 02:00 నుంచి సాయంత్రం 6:00 వరకు ఉంటుంది గమనించ మని కోరారు.

## పంచాయతీ కార్యదర్శి కొమరగిరి సంక్రాంత్ అనారోగ్యంతో మృతి

**సంతాపం తెలిపిన టీడీపీ నేతలు.**



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3( వార్త ప్రభ )** జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కొమరగిరి సంక్రాంత్ (45) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు.( కర్ణం చంద్ర కాంతారావు అబ్బాయి ) ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందారు. వీరికి భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా వీరి మృతి పట్ల పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కట్టా నరసింహారావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ శ్రీ తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్లు నూతలపాటి చెన్నకేశవ రావు, వాసిరెడ్డి బెనర్జీ, కాకాని శ్రీనివాసరావులు, లగడపాటి వెంకటేశ్వర రావు, టి డి పి అధికార ప్రతినిధి నాలమోలు శివరామ ప్రసాద్,సంతాపం వ్యక్తం చేశారు...

## విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పంపిణీ.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3( వార్త ప్ర భ )** పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్లపాడు గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ ముండ్లపాడు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ డబ్ల్యు నందు గ్రామంలోని దాతలు చెంద్రుపట్ల లక్ష్మీనారాయణ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ పాలక వర్గ సభ్యులు, గుత్తా హనుమంతరావు నీటి సంఘం అధ్యక్షులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సుమారు 300 మందికి నోట పుస్తకములను దాతలు చంద్రుపట్ల లక్ష్మీనారాయణ సహకారంతో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ మధిర వారి సౌజన్యంతో సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.లింగయ్య మరియు నల్లపునేని సుబ్రహ్మణ్య స్వామి , పాఠశాలలోని ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్



**విజయవాడ పశ్చిమఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ,ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, నాగోతి రామారావు,దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అవ్వారు శ్రీనివాసరావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బలివాడ పట్నాయక్ , జనసేన 53 వ డివిజన్ అధ్యక్షులు పులిచేరి రమేష్,బీజేపీ నాయకులు దుర్బేసుల హుస్సేన్, దేవిన హరి ప్రసాద్ , కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వైద్య సహాయం, రేషన్ కార్డులు, స్థానిక సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు..చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగిలిన వాటిని సంబంధిత శాఖల ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజా దర్బార్ల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కూటమి నేతలు తెలిపారు...

# గుడివాడ తాలూకా పి.ఎస్.లో మిస్సింగ్ కేసు నమోదు !



**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. చౌటపల్లి గ్రామ నివాసి వెలగలేటి రాంబాబు (50) జూలై 31, 2026న ఉ॥ 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లారు. ఆ తర్వాత ఆయన ఇంటికి తిరిగి రాలేదు. ఈ మేరకు రాంబాబు భార్య వెలగలేటి సత్యవతి గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే గుడివాడ రూరల్ మండలం పోలీసులకు నెంబర్లు 9440796427 (ఎస్.ఐ) కు గాని, గుడివాడ రూరల్ పి.ఎస్, 08674-242143 కు తెలపాలనీ కోరారు.

# తల్లిపాలే చిన్నారులకు బలం..



**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** తల్లి పాలే చిన్నారులకు బలమని వంటి అని ఎంఎస్‌కె మహిళా పోలీస్ రమాదేవి, ఏఎన్ఎం వనజ లు అన్నారు. గుడివాడ అర్బన్ సెక్టార్ -2 సంఘం స్కూల్ నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ను సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్‌కె మహిళా పోలీస్ రమాదేవి, ఏఎన్ఎం వనజ లు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ఎంతో ఆరోగ్యమని, దీని వలన తల్లి బిడ్డలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శనను నిర్వహించి, వాటి ప్రాధాన్యత లను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి. దుర్గాకుమారి, జి. రాజ్యలక్ష్మి, ఎండి నగీన, వి. విజయలక్ష్మి, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికకు నిధులు ఇవ్వొద్దని ఎంపీ చెవిలో ఊదిన జనసైనికుడు ...?

**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పట్టణంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కమిటీ కృషి చేస్తున్న నేపథ్యంలో బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరిని ఫండింగ్ కోసం పెద్దలు ఆశ్రయించారు. సి ఎస్ ఆర్ నిధులు 1.5 కోట్లు ఇప్పించడానికి ఆయన అంగీకారం తెలిపారు. ప్రస్తుతం ఆ విషయం ప్రాసెస్ లో ఉంది. రెండు రోజుల క్రితం కమిటీ పెద్దలు ఎంపీని బందరు లో కలిసి నిధులు విషయమై మరోసారి గుర్తు చేశారు. పెడన నుంచి వెళ్ళినవారు తమ పని ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. ఇలా వచ్చారో లేదో ఒక వార్త కూడా వారి వెనకే పెడన వచ్చేసింది. జనసేన పార్టీ అంటే పట్టణంలోని ముఖ్య టిడిపి నాయకునికి సరిపడటం లేదని అలాంటప్పుడు ఆ ముఖ్య నేత ఆధ్వర్యంలో నడుస్తున్న అభివృద్ధి కమిటీకి నిధులు ఎలా ఇప్పిస్తారు... అని పట్టణానికి చెందిన ఒక జన సైనికుడు ఎంపీ చెవిలో ఊదినట్టు ప్రచారం సాగుతుంది. నిజా నిజాలు తెలుసుకునేందుకు వార్తా ప్రభ ప్రతినిధి ఆ జనసైనికుడిని ప్రశ్నించగా.... ఆరోజు తాను ఎంపీని కలిసిన మాట వాస్తవమేనని అయితే వేరే విషయమై మాట్లాడటానికి మాత్రమే కలిసానని అన్నాడు. అదీ సంగతి మరి.త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ వివాదం అటు తిరిగి ఇటు తిరిగి ఎటు వెళుతుందో చూద్దాం....!

# వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**యోగా పోటీల్లో బంగారు, వెండి పతకాలతో మెరిసిన విద్యార్థులు**



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి శ్రీ లంక వీరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గన్నవరంలో నిర్వహించిన యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీల్లో 10వ తరగతి 'ఎ' విభాగానికి చెందిన విద్యార్థిని శాలిని ప్రియ అద్భుత ప్రతిభతో బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా, మరో నలుగురు విద్యార్థులు వెండి పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. పోటీల్లో పాల్గొన్న మిగిలిన విద్యార్థులకు నిర్వాహకులు భాగస్వామ్య ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు యోగా, క్రీడలు వంటి సహపాఠ్య కార్యక్రమాల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేతలను అభినందించారు.

# తుర్లపాడు లో తల్లిపాల వారోత్సవాలు



**నందిగామ/చందర్లపాడు,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** చందర్లపాడు మండల పరిధిలోని తుర్లపాడు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బాలింతలకు గర్భవతులకు అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిడిపిఓ లక్ష్మీ భార్గవి,టాటా ట్రస్ట్ భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ తల్లిపాలు అన్నది బిడ్డకు దేవుడు ఇచ్చిన వరమని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన గంట నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, స్కూల్ హెచ్ ఎం మరియు అంగన్వాడీ టీచర్స్ కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేద్దాం..

**● టీడీపీ డోర్ టూ డోర్ సర్వేపై సమీక్ష.. చక్కటి పనితీరు కనబరిచిన వారిని అభినందించిన ఎమ్మెల్యే రాము**





**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రజల మంచికి, రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేద్దామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం (ప్రజావేదిక) లో సోమవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని టీడీపీ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో క్లస్టర్ల వారీగా నిర్వహించిన టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమ నివేదికలను ఎమ్మెల్యే రాము నాయకులకు చదివి వినిపించారు. అత్యధిక శాతం సర్వే పూర్తి చేసిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లను ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సర్వే కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకొని మరింత వేగంగా పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ "కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఇస్తానని, పనిగట్టుకుని కొందరు చేసే విమర్శలను పట్టించుకోవద్దనీ సూచించారు. గ్రామ స్థాయి నేతలను కూడా కలుపుకుని ముందుకు సాగుదామని, నాయకుల మధ్య చిన్న చిన్న సమస్యలు ఉంటే సామరస్యంగా సరిదిద్దుకుందామన్నారు. మన ఐక్యతను రాష్ట్ర నాయకత్వానికి మరింత చాటి చెప్పుదాం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జెసిఐ అల్యూమిని క్లబ్ గుడివాడ రీజినల్ బోర్డు

**● నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం.. ● గుడివాడ రీజినల్ ఛైర్మన్‌గా సిహెచ్ మల్లిక్, కార్యదర్శిగా కూరాళ్ళ రాజేష్ మాధవ్, కోశాధికారిగా తాడిపత్రి శ్రీనివాసరావు లు..**



**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** జెసిఐ అల్యూమిని క్లబ్ గుడివాడ రీజినల్ బోర్డు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సత్యనారాయణపురం లోని ఉపద్రష్ట ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించబడినది. చార్టర్ చైర్మన్ గా జెసిఐ పూర్వాధ్యక్షులు సిహెచ్ మల్లిక్, కార్యదర్శిగా కూరాళ్ళ రాజేష్ మాధవ్, కోశాధికారిగా తాడిపత్రి శ్రీనివాసరావు లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీపీ జోన్ చైర్మన్ గ్రంధి శంకర్ గెస్ట్ ఆఫ్ హానర్ గా జోన్ వైస్ చైర్మన్ ప్రత్యూష సుబ్బారావు ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా చార్టర్ ప్రెసి డెంట్ జి జగ్గ రాజు కీనోట్ స్పీకర్ గా ప్రముఖ న్యాయవాది పాస్ట్ జోన్ ప్రెసిడెంట్ జి ఎల్ ఎన్ వి అప్పాజీ ప్రత్యేక ఆహ్వానితులుగా జి ఎస్ ఆర్ అరవింద్ జేసీఐ గుడివాడ అధ్యక్షులు సలీం, జోన్ డైరెక్టర్ ఉరిటి రామారావు జోన్ కోఆర్డినేటర్ లక్కి జైన్ సనక సుబ్బారావు పూర్వ అధ్యక్షులు రూప్ చంద్ జైన్, హేమ బాబు, బడే సాహెబ్, నందూరి ఉమాశంకర్ భోగాది నాగమల్లేశ్వరరావు, ముడిలి రాంబాబు, యు ఆర్ ఎస్ శాస్త్రి, పల్లెబాట సంపాదకులు కొలుసు రాజా, ప్రముఖ పాత్రికేయులు డిఆర్బి ప్రసాద్, లయన్స్ ప్రముఖులు ఎం వీరశేఖర్, పామర్తి కేశవరావు, డివి సత్యనారాయణ, తిరుపతి రెడ్డి మామిళ్ళపల్లి నారాయణరెడ్డి, రోటరీ ప్రముఖులు పొన్నూరు రామకృష్ణ వాకర్స్ జిల్లా సభ్యులు గంట చంద్రశేఖర రావు లక్ష్మీనారాయణ రెడ్డి చలువాది మోహన్ రావు, సామి రామ్మోహన్రావు అన్నం చిన్న వీరస్వామి వాసవి క్లబ్ నాయకులు గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా రీజినల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సిహెచ్ మల్లిక్ ని పలువురు అభినందించారు.

# ఈనెల 5న గుడివాడలో జాబ్ మేళా..

**-నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ బాలాజీ**

**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.05.08.2026 బుధవారం నాడు ఉదయం 09:00 గంటలకు గుడివాడ లోని పాత కరెంటు ఆఫీస్ రోడ్ లోని ముగ్గు బజార్ సెంటర్ నందు గల =జుణుఖచీ ఫౌండేషన్ నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో ప్రిన్స్టన్ ఐటి సర్వీసెస్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, వరుణ్ మోటార్స్, ఖచీూ మిండా లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తూట్ మనీ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, అడెక్కో, బజాజ్ ఫిన్సర్వ్,-ూఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి 11కు పైగా ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, 596కు పైగా వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఐతీ. పి. నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసి పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఆగష్టు 5న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, ూాచీ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 98488 19682, 96666 54641, 90226 79999 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వ హామీల్లో 90 శాతం పైగా అమలు : ఎమ్మెల్యే రాము

**● గుడివాడ -30వ వార్డు ధనియాలపేటలో టీడీపీ డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. రూ. 3 కోట్లతో తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులు పరిశీలన..**





**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి కూటమి ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అందరం కలిసి గుడివాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ 30వ వార్డు ధనియాలపేటలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృతంగా పర్యటించారు. ముందుగా ధనియాలపేటలో 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 90 శాతానికి పైగా పూర్తయి తుది దశకు చేరుకున్న ధనియాలపేట మెయిన్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ డీఈ సతీష్ చంద్ర ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కూటమి శ్రేణులతో కలిసి వార్డులో ఎణూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము చేపట్టారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రచార కరపత్రాలను కూడా ఆయన ఇంటింటికి పంపిణీ చేశారు. ధనియాలపేటలో చిరకాలంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపిన ప్రజలు, అంతర్గత రహదారుల సమస్యలను కూడా వెసులుబాటును బట్టి పరిష్కరించాలని ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు. పర్యటనలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజును ఎమ్మెల్యే రాము పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంచుమర్తి శ్రీనివాసరావు, రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పమిడి సుబ్రమణ్యం, జనసేన సుభాషిని, నరేంద్ర, కోడూరు ప్రభు, పోలాసి ఉమయ్య, నాగేశ్వరరావు, మార్గాన్ని లలిత, రేలా నరేంద్ర, జీఝా చోటు, కూటమి నాయకులు, 30వ వార్డు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు లేకుండా చూడాలి: డిఎం అండ్ హెచ్వో

**● ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ**



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** జిల్లాలో గర్భిణీ స్త్రీల సమస్యలు ముందుగానే గుర్తించి మాతృ మరణాలు లేకుండా వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకుని వెళ్ళి సుఖ ప్రసవాలు అయ్యేలా చూడాలని ఆరోగ్య కార్యకర్తలకు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టరు కె.అనిత సూచించారు.జిల్లాలో మహిళా ఆరోగ్య కార్యకర్తలకు అర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అధిక ప్రమాదకర గర్భధారణ సమస్యల గుర్తింపు,నిర్ధారణపై శిక్షణ జిల్లా వైద్యాధికారి వారి కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎండహెచ్ఓ డాక్టర్ కె .అనిత మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భిణులను కలిసి పోషకాహారం, వైద్య పరీక్షలు, వ్యాయామంపై అవగాహన కల్పించాలని,అధిక ప్రమాదకర పరిస్థితులను గుర్తించడంలో అవగాహన లోపించడం వల్ల చాలా మంది మహిళలు,నవజాత శిశువులు మరణాలు, అనారోగ్యాలకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు.ఎల్ఎమ్ఎస్ అప్లికేషన్ ద్వారా ఎఎన్ఎమ్ లు అధిక ప్రమాద గర్భధారణలకు సంబంధించిన పాఠ్యాంశాలను వీడియోల రూపంలో నేర్చుకోవచ్చునని,ఈ యాప్ సీనియర్ గైనకాలజిస్టుల చర్చలు,వైద్య మార్గదర్శకాలు,క్విజ్ లు ఉంటాయని తెలిపారు. శిక్షణానంతరం కూడా ఈ యాప్ ద్వారా ఆరోగ్య సిబ్బంది తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని,తాజా వైద్య సమాచారం,కొత్త హెచ్ఆర్పీ కంటెంట్ కూడా ఈ యాప్లో అందుబాటులో ఉంటాయని, ఎఎన్ఎమ్ సపోర్ట్ సిస్టం ద్వారా ఎఎన్ఎమ్ లు గర్భిణీ సంరక్షణ (ఏఎన్సీ), అధిక ప్రమాద గర్భధారణలకు సంబంధించిన సందేహాలను 24 గంటలూ, వారంలో 7 రోజులూ సందేశం లేదా వాయిస్ రూపంలో అడిగి తక్షణమే సమాధానాలు పొందవచ్చు అన్నారు. గర్భిణులకు మెరుగైన సేవలు,సురక్షిత ప్రసవాలు,మాతృ మరణాలు లేకుండా చేయడం,అధిక ప్రమాద గర్భధారణ, రక్తహీనత,అధిక రక్తపోటు, మూర్ఛరోగం, మధుమేహం వంటి అంశాలపై డా.మౌనిక, డా.బాబు శివ వివరించారు. అర్మాన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది డాక్టర్ శివప్రసాద్ శిక్షణకు సంబంధించిన కోర్సు మెటీరియల్ సరఫరా చేసి, గ్రామ స్థాయిలో వారి విధుల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఓ.కె వి.సుబ్బరాజు, డిపిహెచ్ఎన్ కె. నీలవేణి,మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక పామర్రు రోడ్డు, కోతి బొమ్మ సెంటర్ వద్ద ఉన్న ప్రభావతి గార్డెన్స్ లో రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కీర్తిశేషులు టి లక్ష్మీ పెరుమాళ్ళు, భార్య కీర్తిశేషులు ప్రభావతి, కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్‌ల జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ ఉచిత మెడికల్ క్యాంపులో డాక్టర్ సిద్దార్థ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఎముకలు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, ఊపిరితిత్తుల సమస్యలపై పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు తో పాటు 68 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు, కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు, గండు నరేష్ లు మాట్లాడుతూ విభిన్న రకాల ఆరోగ్య సమస్యలతో ఆకస్మిక మరణాలు సంభవిస్తున్న నేటి తరుణంలో ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు సిహెచ్ సూర్యచంద్రరావు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** మద్దాయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 150వ జయంతి వేడుకలను ఆదివారం ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భాస్కర్‌రావు, ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని బట్లపెనుమర్రు గ్రామంలో జన్మించిన పింగళి వెంకయ్య స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. 1921లో విజయవాడలో మహాత్మా గాంధీని కలిసిన సందర్భంగా వివిధ దేశాల జాతీయ పతాకాలపై తాను చేసిన అధ్యయనాన్ని వివరించిన పుస్తకాన్ని అందజేయగా, భారతదేశానికి జాతీయ పతాకాన్ని రూపొందించాలని గాంధీజీ సూచించారని చెప్పారు. ఆ సూచన మేరకు పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా నేడు భారత జాతీయ పతాకంగా నిలిచిందని పేర్కొన్నారు. దేశ జాతీయ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు తెలుగువాడు కావడం ప్రతి తెలుగువారికి గర్వకారణమని, దేశభక్తి, త్యాగనిరతి, నిస్వార్థ సేవకు పింగళి వెంకయ్య ఆదర్శప్రాయుడని భాస్కర్‌రావు అన్నారు. నేటి విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఉప్పలపు శివ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కానూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**● ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది.**

**● టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



**మచిలీపట్నం,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ పరిధిలోని జి. కానూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు అందేలా కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ల పంపిణీ మరింత వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా వృద్ధాప్య పింఛనును 4,000/- రూపాయలు వికలాంగులకు రూ.6,000/- డయాలసిస్ బాధితులకు 10,000/- రూపాయలు మంచానికే పరిమితమైన వారు లేదా పక్షవాతం బారినపడిన వారికి 15,000 రూపాయలు చొప్పున పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని స్పష్టం చేశారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని అమలు చేస్తూ లబ్ధిదారులకు ప్రతి నెలా సమయానికి పింఛన్లు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మోకా వెంకన్న, కమ్మగట్టి అశోక్, వీర సత్యనారాయణ, సిద్ధిరెడ్డి వేణు, దేవిరెడ్డి సత్యనారాయణ, గోకపాటి విజయ్, స్వర్ణ గ్రామ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకుమిల్లి లో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును పంపిణీ చేసిన పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన పత్రికా విలేకరు పట్టపు రమేష్ బాబు తల్లి పట్టపు విజయలక్ష్మి కు వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.71,491/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం వారి స్వగృహానికి స్వయంగా వెళ్లి అందజేసిన పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, సామాన్య కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం, వారి కష్టాల్లో భాగస్వాములై అవసరమైన సహాయాన్ని అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు పాల్గొన్నారు

## శాకంబరి దేవిగా సాతులూరు భ్రమరాంబ..



**కృత్తివెన్ను ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పూజలలో భాగంగా సోమవారం నాడు భ్రమరాంబ అమ్మవారిని శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వక్కలగడ్డ కరుణకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అ 175 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయం అని, ఇంతటి మహిమాన్విత దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి కరుణ కుమార్, గ్రామస్తుల సహాయ సహకారాలతోప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు..

## బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలని మైలవరం సీడీపీవో పుష్పలత అన్నారు. మైలవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇబ్రహీంపట్నం లెనిన్ నగర్ అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుస్థిరమైన జీవితానికి తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించాలన్నారు. బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లులకు రొమ్ము కేన్సర్ రాకుండా ఉంటుందని చెప్పారు. తల్లి పాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ మాధవి, హెల్త్ డిపార్ట్ మెంట్ హెచ్ వీ రాజకుమారి, అంగన్ వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా యూత్ ఫోర్స్ పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధిగా రామిశెట్టి కళ్యాణ్ నియామకం..

**హర్షం వ్యక్తం చేస్తున్న ఏలూరు జనసైనికులు, మెగా అభిమానులు..**




**ఏలూరు, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళె ఉద్దేశ్యం తో మెగా యూత్ ఫోర్స్ పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధిగా ఏలూరుకు చెందిన జనసేన నాయకులు, మెగా ఫ్యామిలీ వీరాభిమాని రామిశెట్టి కళ్యాణ్ ని కొనిదల సుష్మిత అధికారికంగా నియమించారు.. ఈ నియామకం పట్ల పలువురు జనసైనికులు, మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు..

## బైక్ ప్రమాదంలో మృతి చెందిన గిరిజన కుటుంబానికి ఆదివాసి సంక్షేమ సంఘం అండ



**సంగం ఆగస్టు 03 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగంలోని తిరుమనతిప్ప ఎస్టీ కాలనీలో ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందిన గిరిజనుడు మణి కుటుంబానికి ఆదివాసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక నిత్యావసర సహాయం అందించారు.ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. సురేష్ సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు బొచ్చు నాగేశ్వరరావు సహకారంతో గ్రామానికి చెందిన దాతలు టీడీపీ నాయకుడు కాకు మధుసూదన్ యాదవ్ నేతాజీ కాలేజ్ కరస్పాండెంట్ మదర్ భాష తదితరుల సహకారంతో బాధిత కుటుంబానికి ఒక బియ్యపు బస్తా నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు రూ.5,000 నగదు అందజేశారు.మృతుడు మనీకి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న నేతాజీ కాలేజ్ కరస్పాండెంట్ మదర్ భాష, పిల్లలు ఇంటర్మీడియట్‌కు చేరుకున్నప్పుడు ఉచితంగా విద్య అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్నీ విధాల ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో నారే వెంకటేశ్వర్లు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా తాతా మనవడి జన్మదినోత్సవం....

**విజయవాడ, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర్య పోరాట సమరయోధుడుగా,ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యుడుగా, వ్యవసాయ పశు పోషక, పౌరసేకరణ శాఖ మంత్రి గా,జై ఆంధ్ర ఉద్యమంలో కీలక నాయకుడుగా ప్రజలచే "ఉక్కు కాకాని " ప్రశంసలందుకున్న మహా నాయకుని జయంతి సందర్భంగా.... అదే వారసత్వ పరంపర అందుకున్న మనవడి కాకాని తరుణ్ జన్మదినోత్సవం కూడా అది రోజు అవడం యాధృచ్ఛికము.మరియు ఆనందదాయకం. ఈ సందర్భంగా ఈరోజు ఠాగూర్ స్మారక గ్రంథాలయం విజయవాడ బందర్ రోడ్డు వద్ద ఘనంగా కాకాని జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ పాతూరి నాగభూషణం కాకాని సేవలను కొనియాడుతూ అలానే ఆ రోజుల్లో పాతూరి నాగభూ షణం నెలకొల్పిన బోటు గ్రంథాలయాన్ని గుర్తు చేశారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం కాకాని సేవలను కొనియాడారు. తాతకు తగ్గ మనవడుగా సేవలందిస్తున్న తరుణ్ సేవలను అభినందించారు.... ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులకు కావలసిన కుర్చీలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మీయ అతిథులను కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎస్ బేగ్ ఘనంగా సత్కరించి సన్మానించారు... ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని కే రమాదేవి మరియు గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు... శ్రీ



కాకాని తరుణ్ జన్మదిన పురస్కరించుకొని అందరికీ మిఠాయిలు అందజేశారు. అలాగే రాబోయే కాలంలో గ్రంథాలయాలకి మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లుగా తరుణ్ తెలియజేసారు.... సేవలను వారసత్వం గా అందిపుచ్చుకున్న తరుణ్ కి ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిని రమాదేవి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## గద్వాల సోమన్నకు "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి" జాతీయ పురస్కారం

**కర్నూలు, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్నను "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారం వరించింది.ప్రతి ఏటా విద్యాప్రదాత,విశ్రాంత అధ్యాపకులు స్వర్గీయ శ్రీ ముప్పవరపు వెంకటేశ్వరావు, స్వర్గీయ ముప్పవరపు ఆదిలక్ష్మి తల్లిదండ్రుల పేరిట యం. వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు ఆ సంస్థ చైర్మన్ యం.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి యం. విజయ లక్ష్మి దంపతులు, విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు రోటరీ క్లబ్, నెల్లూరులో అందుకున్నారు. అలాగే సోమన్న "ప్రసన్న వదనం" మరియు "చెంగల్వ పూదండ పుస్తకాలు ఆవిష్కరించి, సభకు పరిచయం చేశారు.అచిర కాల వ్యవధిలో శతాధిక పుస్తకాలు(106) వ్రాసి ముద్రించిన విషయం అందరికీ విదితమే.బాలసాహిత్యంలో "బాల గేయ బ్రహ్మ" గద్వాల సోమన్న అవిరళ కృషికిగానూ ఈ పురస్కారము ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సినీ, సీరియల్ నటుడు యం. మోహన్,ఆరెకటిక



నాగేశ్వరావు,బొగ్గరపు రాధాకృష్ణ, సుబ్బయ్య, ఆదినారాయణ రెడ్డి మరియు ఎందరో మహానుభావులు పాల్గొన్నారు.ప్రతిష్టాత్మకమైన పురస్కార గ్రహీత గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభిందించారు.

## సీపీఐ పాదయాత్రలు జయప్రదం చేయండి...

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్**



**రాజాం, ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆగస్టు 6 నుంచి 15 వ తేదీ వరకునిర్వహిస్తున్న పాదయాత్రలు, ప్రచార ఆందోళనలు, సెప్టెంబరు 1 న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా నీలకంఠేశ్వర యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బీజేపీఅభివృద్ధి, ఉపాధి, సంక్షేమం, సుపరిపాలన, మెరుగైన భవిష్యత్ అందిస్తామనివాగ్దానం చేసిందన్నారు. కానీ నేడు దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేనిద్రవ్యోల్బణం, విస్తరిస్తున్న అసమానతలు,బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ,కుచించుకుపో తున్నప్రజాస్వామ్యం,పెరిగిపోతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటో ందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేకపోయినా ఇంటింటికి టిడిపి పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం చేపట్టారని, ఏం సాధించారని ఈ కార్యక్రమం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంటింటికి తిరిగే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిలదీయాలని కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారా లేదా అనేది కూడా ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పేలా ప్రశ్నించాలన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు,అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 15 వ తేదీవరకు నిర్వహించే పాదయాత్రలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. ధరల పెరుగుదలను తక్షణమేనియంత్రిం చాలని,విద్య, ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలని, పంటలకు కనీసంమద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని,యువతకు ఉద్యోగాలు కల్పించాలని,మహిళా రిజర్వేషన్ ను తక్షణం అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని,దళిత, ఆదివాసీలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.వి.బి.జి రాం జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ స్థానిక నాయకులు ఎం శ్రీదేవి, ఎచ్చెర్ల ప్రసాద్ , హరి తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని....!

**ధరల భారం నుంచి సాధారణ ప్రజలకు ఊరట**

**మైలవరం రైతు బజార్‌లో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన పొనకళ్ళ నవ్యశ్రీ**

**మైలవరం ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్కువ ధరకే బియ్యం విక్రయాల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజలపై బియ్యం ధరల భారాన్ని తగ్గిస్తూ నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరలకు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.ఈ పథకం కింద బీపీటీ స్టీమ్ రైస్‌ను కిలో రూ.52 కు, బీపీటీ గ్రేడ్-1 పచ్చి బియ్యాన్ని కిలో రూ.50 కు విక్రయిస్తున్నారు. ప్రతి కుటుంబం నెలకు 10 కిలోల వరకు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారు.రైతు బజార్లు, రైస్ మిల్ అవుట్‌లెట్ల ద్వారా ఈ బియ్యాన్ని విక్రయిస్తున్నారు.దేశంలో ని పలు ప్రాంతాల్లో ఇదే రకం బియ్యం కిలో రూ.60 నుంచి రూ.62 వరకు విక్రయమవుతుం డగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.50--52 కే అందుబాటు లోకి తీసుకురావడం విశేషమని అధికారులు తెలిపారు.పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు మైలవరం రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని మైలవరం మార్కెట్



యార్డు చైర్‌పర్సన్ పొనకళ్ల నవ్యశ్రీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ ధరియా, సివిల్ సప్లయిస్ డీటీ నాగరాజు, తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శీలం బ్రాహ్మయ్య, టీడీపీ టౌన్ అధ్యక్షుడు షేక్ కరీం, మండల కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, మహిళా నాయకులు పసుపులేటి రేణుక, షేక్ షాహినా బేగం, జనసేన గ్రామ అధ్యక్షులు మెరుగు నాగేశ్వరరావు (నాని), తోట మాధవరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సప్తసింధు పోటీల్లో పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. కేంద్ర సంస్కృతి శాఖ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తసింధు--2026 అమరావతి ఎడిషన్ పోటీల్లో తమ విద్యార్థులు పలు బహుమతులను సాధించిన ఆ కళాశాల విద్యార్థుల అభినందన కార్యక్రమం కళాశాల కమిటీ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో తమ కళాశాల నుంచి పలు బృందాలు పాల్గొన్నాయని పేర్కొన్నారు. అందులో బెస్ట్ ఎస్తిటిక్ విభాగంలో ప్రథమ, బెస్ట్ రంగోలిలో ద్వితీయ బహుమతులను సాధించారని పేర్కొన్నారు. ప్రధానంగా భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపద ముఖ్యాంశాలుగా ఈ పోటీలు జరిగాయని పేర్కొన్నారు.



విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులతో చిట్టా అమర్‌సుధీర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మడపల్లి లో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం

**రెండేళ్ల పాలనలో నమ్మకం అభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు వివరణ**



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామంలో రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన శుభ సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు వివరించి వారి సలహాలు సూచనలు తీసుకుని మెరుగైన పాలన అందించటానికి ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషదాయకం అని ప్రజలు ముక్త కంఠంతో చెబుతున్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ సొసైటీ అధ్యకుడు భూదళ్ల వీర రాఘవ రెడ్డి టిడిపి నాయకులు మల్లవరపు నారాయణ రెడ్డి బూత్ కన్వీనర్ మూలం రెడ్డి సుధాకర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ జువ్విగుంట బుజ్జమ్మ టిడిపి పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోమవరపు హజరత్తయ్య మూలం రెడ్డి సంతోష్ రెడ్డి సురేందర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు నవజాత శిశువులకు వెలకట్టలేని సంపద

**జి.కొండూరులో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**



**జి.కొండూరు ఆగస్టు 03 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తల్లిపాలు నవజాత శిశువులకు వెలకట్టలేని సంపద అని సిడిపివో కె.పుష్పలత అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్య క్రమంలో భాగంగా స్థానిక జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింత లకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ కె.పుష్పలత మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, మనుగడ, పోషణ, అభివృద్ధిలో తల్లిపాలే కీలకం అన్నారు. తల్లిపాల విశిష్ఠత, ప్రాధాన్యం గురించి క్షేత్రస్థాయి లో అవగాహన కల్పించేందుకు ఏటా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ వారోత్సవాలు ఆగస్టు 1వ తేదీ నుంచి 7 వరకు జరుగుతాయ న్నారు.డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ముర్రు పాలు తాగిస్తేనే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగేందు కు అవకాశం ఉందన్నారు.పిల్లలకు తల్లిపాలతో అదనంగా ఆహారం అందించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, టాటా ట్రస్ట్ ప్రతినిధి,అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ కోమరగిరి భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 3( వార్త ప్రభ )** జగ్గయ్యపేట మండలం,గౌరవరం గ్రామ పంచాయతీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్న పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కోమరగిరి సంక్రాంతి శర్మ సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పెనుగంచిప్రోలు గ్రామంలో గృహానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు...

## నూతన ఎస్సై అయ్యప్పను కలిసిన మండల టిడిపి నాయకులు



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** చేజర్ల మండల పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అయ్యప్ప ను టిడిపి నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా చేజర్ల మండల టిడిపి కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్ సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవ రెడ్డి టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సోమవరపు హజరత్తయ్య స్థానిక ఎస్సై ను కలిసి శాలువా కప్పి సత్కరించడం జరిగింది అలాగే శాంతి భద్రతల విషయంలో ఆయనతో చర్చించి చేజర్లకు స్వాగతం పలుకుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.